తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 289 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 31 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# టార్గెట్ 10-14




## మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌దే ఆధిక్యం

- పట్టు నిలుపుకొనేలా వ్యూహాలకు పదును
- ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన కాంగ్రెస్
- ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లినుంచి శంఖారావం
- అక్కడి నుంచి వరుసగా సీఎం పర్యటనలు

వివరాలు 2లో..

పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. 14 స్థానాల్లో గెలువాలన్న లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతున్నది. ఎన్నికల ప్రచారాన్ని కూడా వెంటనే మొదలు పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎలక్షన్ కమిటీ సమావేశమైంది.

– తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్):





# సిరిసిల్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్




- మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి అడుగులు వేస్తున్నట్లు సమాచారం
- కేటీఆర్‌కు షాక్ ఇచ్చే వ్యూహాలు రచిస్తోన్న కాంగ్రెస్
- బీఆర్ఎస్‌కు రాజీనామాలు చేసిన పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై పూర్తి స్థాయిలో ఫోకస్ చేసింది. వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకోసం వ్యూహాత్మకంగా పావులు కదపాలని యోచిస్తోంది. పట్టు పెంచుకోవడంలో భాగంగా బీఆర్ఎస్‌ను బలహీనం

మిగతా 2 లో

## మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కస్టడీకి నాంపల్లి కోర్టు గ్రీన్ సిగ్నల్

- 8 రోజుల ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతి
- బినామీల ఆస్తులపై దర్యాప్తు చేయాలన్న ఏసీబీ



2

## విద్యుత్ సరఫరా, పంపిణీ సంస్థల్లో సమ్మెలను నిషేధించిన ప్రభుత్వం

ఎస్మా చట్టం కింద 6 నెలల పాటు నిషేధిస్తూ నిర్ణయం




2

# పదేళ్లు మీ ప్రభుత్వంలో పూలె విగ్రహం గుర్తుకు రాలేదా

**కవితపై ఘాటు వాఖ్యలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు**





హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహనీయులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి కవిత వినతిపత్రం కూడా అందజేశారు. అయితే కవిత ప్రతిపాదనపై కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తుతున్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టాలని ఇప్పుడు గుర్తొచ్చిందా.. పదేళ్లు మీ ప్రభుత్వంలో ఉండి ఏం చేశారంటూ హస్తం నేతలు మండిపడుతున్నారు. తాజాగా ఇదే అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ

మిగతా 2 లో

## మేడారం జాతరకు మహిళల ఉచిత ప్రయాణంపై

# ప్రభుత్వం కీలక నిర్ణయం



- టీఎస్ఆర్టీసీ ప్రతిపాదనలను తోసిపుచ్చిన మంత్రులు
- సాధారణ రోజుల్లోనే కాదు పండుగలకు, జాతరలకు కూడా ప్రయాణం ఉచితమే
- స్పష్టం చేసిన మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ సదుపాయం కేవలం సాధారణ రోజుల్లోనే మాత్రమే కాకుండా పండుగలు, పర్వదినాలలోనూ వర్తిస్తుందని చెప్పారు.

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): ఈ క్రమంలో ఫిబ్రవరి నెలలో మేడారం జాతర జరగబోతోన్న సందర్భంగా జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు, ఈ క్రమంలో మేడారం

మిగతా 2 లో

## కాంగ్రెస్ తరపున ప్రచారానికి ఏపీకి వెళ్తా

మంత్రి కొండా సురేఖ
కాంగ్రెస్ అధికారంలోకి రావడమే తమ లక్ష్యమని స్పష్టం



2

# భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలకు సిద్ధమవుతున్న టీఎస్ఆర్టీసీ




తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) ఉద్యోగ నియామకాలను చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దాదాపు 3వేల పోస్టుల భర్తీ చేయనున్నట్లు సమాచారం. ఇటీవల

మిగతా 2 లో




## ఆగిపోయిన కొత్త ఎమ్మెల్సీల

# ప్రమాణ స్వీకారం

**ఉత్తర్వులు ఇచ్చే వరకు కొత్త చేయించవద్దని హైకోర్టు ఆదేశాలు**

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): ఇటీవల గవర్నర్ కోటాలో తెలంగాణలో నామినేట్ అయిన కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

మిగతా 2 లో


## గద్దర్ విగ్రహ ఏర్పాటుకు హెచ్ఎండీఏ ఆమోదం

స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



2

# టార్గెట్ 10–14




తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. 14 స్థానాల్లో గెలువాలన్న లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతున్నది. ఎన్నికల ప్రచారాన్ని కూడా వెంటనే మొదలు పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎలక్షన్ కమిటీ సమావేశమైంది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల్లోకి వెళ్లాలని కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు ఇంద్రవెల్లిలో 2వ తేదీన భారీ సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంద్రవెల్లి అమర వీరుల కుటుంబాలను రేవంత్ కలిసి మాట్లాడటానికి స్థానిక నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలా రాష్ట్రవ్యాప్తంగా వారంలో రెండు మూడు రోజులు జిల్లాల పర్యటన చేయాలన్న నిర్ణయానికి రేవంత్ వచ్చారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక సభ పెట్టాలని నిర్ణయించింది. పార్లమెంటు ఎన్నికలకు ఇంకా 60 రోజులు మాత్రమే సమయం ఉందని, నాయకులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రచారంలో ఉండాలని ఇప్పటికే కాంగ్రెస్ నాయకత్వం కేడర్‌కు ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఇంచార్జ్‌లను నియమించింది.

**10–14 స్థానాల గెలుపే టార్గెట్**

రాష్ట్రంలో ఉన్న17 పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ 10 నుంచి 14 స్థానాలు గెలవాలన్న లక్ష్యంతో ఉన్నది. ఈ మేరకు ఆ పార్టీ అంతర్గత సర్వేలు చేయించుకున్నట్లు సమాచారం. అలాగే పార్లమెంటుకు గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు పార్టీ దరఖాస్తులను ఆహ్వానించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 10 నియోజకవర్గాలలో స్పష్టమైన మెజార్టీతో గెలిచే అవకాశం ఉన్నట్లు పార్టీ అంచనా వేసింది. మిగిలిన నియోజకవర్గాల్లో కూడా గెలిచే విధంగా పనిచేయాలని నిర్ణయించింది. గట్టిగా పనిచేస్తే హైదరాబాద్ చుట్టూ ఉన్న పార్లమెంటు స్థానాలు కూడా కైవసం చేసుకోవచ్చుని పార్టీ భావిస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా ఖమ్మం, నల్లగొండ, భువనగిరి, మహబూబాబాద్, వరంగల్, నాగర్ కర్నూల్, మల్కాజిగిరి, పెద్దపల్లి, మహబూబ్‌నగర్, చేవెళ్ల, కరీంనగర్, జహీరాబాద్‌లలో గెలుస్తామన్న ధీమాతో కాంగ్రెస్ ఉన్నది. ఈ మేరకు ఆ పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేలో ఈ విషయం స్పష్టమైందని తెలిసింది. ఇవేకాకుండా మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాలలో ఒక రెండింటిని ఎలాగైనా గెలువాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన మెదక్‌తోపాటు నిజామాబాద్, ఆదిలాబాద్‌పై కేంద్రీకరించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలిసింది.

**కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశావహులు**

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో కూడా పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందన్న ధీమా రావడంతో కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితా పెరుగుతోంది. ఒక్కో నియోజకవర్గం నుంచి అనేకమంది పోటీ పడుతున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలపై దృష్టి కేంద్రీకరించింది. ఈ మేరకు ఇతర పార్టీలలో ఉన్న బలమైన నాయకులపై కూడా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే బీఆరెస్, బీజేపీల నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్టు ప్రచారం జరుగుతోంది. కాగా మెదక్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, పలువురు నాయకులు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో ఆపరేషన్ ఆకర్ష్ మొదలైందా? అన్న చర్చ కూడా జరుగుతోంది. తాజాగా బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి (అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్) సంగీతారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిన కలువడం రాజకీయంగా చర్చనీయాంశమవుతున్నది.

## మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కస్టడీకి నాంపల్లి కోర్టు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు చెప్పింది. ఏసీబీ అధికారులు వేసిన కస్టడీ పిటిషన్‌పై కోర్టు మంగళవారం విచారణ జరిపింది. 10 రోజుల కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో ఏసీబీ పిటిషన్ దాఖలు చేయగా 8 రోజుల కస్టడీకి కోర్టు అనుమతినిచ్చింది. ఈ కేసులో బినామీల విచారణ, ఆస్తులపై దర్యాప్తు చేయాలన్న ఏసీబీ ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసింది. అధికారులను సైతం ఏసీబీ విచారించనుంది. హెచ్‌ఎండీఏ, రేరా, మెట్రోలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఆరా తీయనుంది. హైరైజ్ బిల్డింగ్ అనుమతుల్లో అక్రమాలపై విచారణ చేపట్టనుంది. కోర్టులను సైతం తప్పుదోవ పట్టించి, వివాదస్పద భూముల్లో అనుమతులు ఇచ్చినట్లు ఏసీబీకి పలు ఫిర్యాదులు అందాయి. దీంతో ఏసీబీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా శివబాలకృష్ణను ఏసీబీ విచారించనుండటంతో పలువురు అధికారుల్లో భయం పట్టుకుంది. ఈ విచారణలో తమ పేర్లు ఎక్కడ బయటకువస్తాయోనని భయపడుతున్నారు.

## విద్యుత్ సరఫరా, పంపిణీ సంస్థల్లో సమ్మెలను నిషేదించిన ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, పంపిణీ సంస్థల్లో సమ్మెలను ప్రభుత్వం నిషేదించింది. అలానే ఎస్మా చట్టం కింద 6 నెలల పాటు ట్రాన్స్ కో, ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ సంస్థల్లో సమ్మెలు నిషేధిస్తూ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ మేరకు ఎస్మా చట్టం కింద 6 నెలల పాటు ట్రాన్స్ కో, ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ సంస్థల్లో సమ్మెలు నిషేదిస్తున్న దాని పై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కాంగ్రెస్ తరపున ప్రచారానికి ఏపీకి వెళ్తా

తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి కొండా సురేఖ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో జరగనున్న ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ తరపున ప్రచారానికి వెళ్తానన్నారు. తాను వైసీపీలో లేనని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఏపీ ఎన్నికల షెడ్యూల్ రాగానే తప్పకుండా వెళ్తానన్నారు. ఏపీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రచారంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ మంగళవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కాంగ్రెస్ తరపున ప్రచారానికి వెళ్తానని చెప్పుకొచ్చారు. తాను వైసీపీలో లేనన్న విషయాన్ని సురేఖ గుర్తు చేశారు. అక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రావడమే తమ లక్ష్యమన్నారు. గతంలో హరితహారం పేరిట అనేక అక్రమాలు జరిగాయని.. దీని గురించి చర్చించి మళ్లీ మాట్లాడుతామని తెలిపారు. హరితహారం కొనసాగించాలా..? వద్దా..? అన్నది సీఎం నిర్ణయమన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మంత్రి సురేఖ ఆరోపించారు.

## గద్దర్ విగ్రహా ఏర్పాటుకు హెచ్‌ఎండీఏ ఆమోదం

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహా ఏర్పాటుకు లైన్ క్లియరైంది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానాన్ని హెచ్‌ఎండీఏ ఆమోదించింది. అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధి తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన భూమిలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది.

## మేడారం జాతరకు మహిళల ఉచిత ప్రయాణంపై ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

జాతర సమయంలో మహిళల నుంచి ఆర్టీసీ బస్సుల్లో టికెట్ వసూలు చేయాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రతిపాదించారు. అయితే ఈ ప్రతిపాదనను డిప్యూటీ సీఎం ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళల నుంచి టికెట్ వసూలు చేయరాదని స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇటీవల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న మేడారం జాతర సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో మహిళల నుంచి టికెట్ వసూలు చేస్తే సంస్థ ఆదాయం పెరుగుతుందని ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన భట్టి మహిళ నుండి వాసులు చేయడం ఏమాత్రం సరికాదని, ఎట్టిపరిస్థితుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. ఒక్క మేడారమే కాదని, ఏ జాతర సమయంలోనూ మహిళల నుంచి టికెట్ వసూలు చేయవద్దని ఆదేశించారు. వచ్చే నెల 18 నుంచి 25 వరకు జరగనున్న మేడారం జాతర కోసం ఆర్టీసీ ప్రత్యేకంగా 6 వేల బస్సులు నడపాలని నిర్ణయించింది. ఒక్క హైదరాబాద్ నుంచే 2 వేల బస్సులను సిద్ధం చేస్తున్నారు.

## ఆగిపోయిన కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి



ఆగిపోనట్లే. ఉత్తర్వులు ఇచ్చే వరకు కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ లను నామినేట్ చేయడాన్ని బీఆర్ఎస్ నేతలు, దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సవాల్ చేశారు. ఇవాళ పిటిషన్ విచారించిన హైకోర్టు వారిద్దరితో ప్రమాణ స్వీకారం చేయించవద్దని ఫిబ్రవరి 8 న మళ్లీ వాదనలు వింటామని తెలిపింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణ, నామినేట్ చేస్తున్నట్లు వీరిద్దరి పేర్లను గవర్నర్ కు పంపారు. అయితే గవర్నర్ వీరి పేర్లను ఆమోదించలేదు. దీనిపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు.

## భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలకు సిద్ధమవుతున్న టీఎస్ఆర్టీసీ

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన కొత్త, పాత రూట్లు, కొనుగోలు చేస్తున్న కొత్త బస్సులలో మరియు సేవలను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేఎబోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ, ప్రత్యేకించి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించిన తర్వాత బస్సులను పెంచడం, ఆర్టీసీ సేవలను బలోపేతం చేసేందుకు రిక్రూట్ మెంట్ ను చేపట్టనున్నట్ల సీనియర్ ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇటీవల టీఎస్ ఆర్టీసి 813 బస్సు, కండక్టర్లు, డ్రైవర్ల పోస్టుల్లో కారుణ్య నియామకాలు చేపట్టేందుకు ప్రణాళికలు వెల్లడించింది. ఇటీవల మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులనుంచి అర్హులైన 50 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు కూడా ఇచ్చారు. కారుణ్య నియామకాలతోపాటు అదనపు నియామకాలు చేపడతామని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే టీఎస్ ఆర్టీసీకి హామీ ఇచ్చింది.

## పదేళ్లు మీ ప్రభుత్వంలో పూలె విగ్రహం గుర్తుకు రాలేదా

మొదటి పేజీ తరువాయి



కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు విషయం 10 ఏళ్ల వాళ్ల ప్రభుత్వంలో కవితకు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుడు ఎవరు అడ్డుకున్నారో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. అప్పటి సీఎం అడ్డుకున్నారా లేక స్పీకర్ అడ్డుకున్నారా అనేది స్పష్టం చేయాలన్నారు. జ్యోతిబాపూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందే కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. మహనీయులను స్మరించుకోవడంలో కాంగ్రెస్‌కు ఎవరూ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతో రాజకీయంగా లబ్ధి పొందేందుకే జ్యోతిబాపూలే అంశం తెరపైకి తీసుకువచ్చారని మండిపడ్డారు. అసెంబ్లీ పరిసరాలు పూర్తిగా స్పీకర్, మండలి చైర్మన్ అధీనంలోనే ఉంటాయన్నారు. మండలి చైర్మన్ వారి పార్టీ మనిషే కదా అని అన్నారు. గవర్నర్ తీసుకునే నిర్ణయాలను వక్రభాష్యం పలకడం కేటీఆర్‌కు సమంజసం కాదన్నారు. ఎమ్మెల్సీల అంశం కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. న్యాయస్థానానికి కూడా వక్ర భాష్యం పలుకుతారా అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు అనేది కేబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

## సిరిసిల్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి




చేయడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తోందని తెలుస్తోంది. బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ వేసినట్టుగా తెలుస్తోంది. ప్రణాళికలో భాగంగా సిరిసిల్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ ప్రయత్నాలలో భాగంగా ఇప్పటికే ముస్తాబాద్ జెడ్పీటీసీ, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు రాజీనామాలు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. వ్యూహాల్లో భాగంగా ఇప్పటికే దాదాపు 40 మున్సిపాలిటీల్లో అవిశ్వాసానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది. కేటీఆర్ విప్‌ను సైతం కౌన్సిలర్లు బేఖాతర్ చేస్తున్నారు. సొంత నియోజకవర్గంలో నేతల తిరుబాటుతో కేటీఆర్‌కు తలనొప్పిగా మారింది. తాజా రాజకీయ పరిణామాలతో కేటీఆర్ ఉక్కిరిబిక్కిరవుతున్నారని తెలుస్తోంది. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు రాజీనామాల బాట పడుతుండడంతో కేటీఆర్ కలవరం చెందుతున్నారు. పార్టీ నేతలను కాపాడుకోలేక ఆయన తంటాలు పడుతున్నారని టాక్ నడుస్తోంది. నియోజకవర్గ సమావేశంలో కేటీఆర్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేసి 24 గంటలు కూడా గడవక ముందే ముస్తాబాద్ జెడ్పీటీసీ గుండం నర్సయ్యతో పాటు పలువురు సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పలువురు ముఖ్యనేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. వీరంతా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ పరిణామం కేటీఆర్‌కు తలనొప్పిగా మారినట్టు పొలిటికల్స్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఈ మేరకు ప్రణాళికలకు హస్తం పార్టీ పదును పెట్టినట్టుగా తెలుస్తోంది. దీంతో కేటీఆర్ చుట్టూ రాజకీయం హాట్‌హాట్‌గా మారింది. ఆపరేషన్ ఆకర్ష్‌ను మొదలుపెట్టినట్టుగా పరిణామాల చూస్తే అర్థమవుతోంది.

## స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు

**కాంగ్రెస్ ఘనతగా చెప్పకోవడం సిగ్గుచేటు**

**ఉద్యోగ నియామకాలను పక్కదారి పట్టించే చర్య**

**మా హయాంలోనే ఆస్పత్రులను ఏర్పాటు చేశాం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్–1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్‌రావు హితవు పలికారు. తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీ బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్‌పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా.. 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో మొత్తం పోస్టుల స ఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందన్నారు. దాంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది 2లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల పక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూప్–1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్–2, జూన్ 1న గ్రూప్–3,4 నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే పక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఓఊఘూఖీ:)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్‌రావు అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# నితీశ్ చర్య అర్థతాత్పర్యాలు

అధికారం కోసం, డబ్బు కోసం నాయకులు పార్టీలు మారటం దేశ రాజకీయాలలో సర్వసాధారణమైపోయినందున ప్రజలకు ఒకప్పటి వలే ఇప్పుడు ఏవగింపు ఏమీ కలుగుతున్నట్లు లేదు. అయినప్పటికీ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చర్య కొంత విస్తుపోయేట్లు చేసింది. ఆయనకు కొంత ప్రతిష్ఠ వుండడం కేవలం ఎంఎల్ఎగా కాక ముఖ్యమంత్రి స్థాయి కలిగి ఇంత త్వరత్వరగా ఐక్య సంఘటనలను మార్చటం, అది కూడా తన వంటి సామాజిక భావజాలమే గల లాలూప్రసాద్‌ను కాదని ఒక హిందూత్వ పార్టీతో చేరటం ఈ ఆశ్చర్యానికి కారణం. ఆ విధంగా మారటానికి నితీశ్ తన కారణాలు తానేవో చెప్తున్నారు. లాలూ నాయకత్వాన గల ఆర్‌జెడి తనకు తగిన గౌరవ మర్యాదలు ఇవ్వటం లేదన్నది ఆయన మాటల సారాంశం. ఇది కనీసం బయటకు వినేందుకు నమ్మదగినట్లు తోచదు. పూర్తి విషయాలు గాని, అసలు నిజాలు గాని ఇప్పట్లో తెలిసేవి కావు. బీహార్ పరిణామాలను గమనిస్తున్న వారికి కలుగుతున్న అభిప్రాయాలు మాత్రం కొన్నున్నాయి. యథాతథంగా నితీశ్ జెడియు కన్న లాలూ ఆర్‌జెడి బలమైన పార్టీ. గత అసెంబ్లీ ఎన్నికలలో జెడియు గెలిచిన సీట్లు 45 కాగా, ఆర్‌జెడి బలం 79. ఆ తర్వాత ఆర్‌జెడి బలం ఇంకా పెరుగుతూ వస్తున్నది. ఇదే స్థితి కొనసాగితే వచ్చే సంవత్సరం మళ్లీ ఎన్నికలలో ఈ సీట్ల వ్యత్యాసం కూడా పెరగవచ్చు. మరొక కోణం నుంచి చూసినప్పుడు నితీశ్‌కు వార్ధక్యం పైబడుతుండగా (జన్మించింది 1951లో), లాలూ కుమారుడైన ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు గత ఎన్నికలలోనే అనూహ్యమైన స్థాయిలో ప్రజాదరణ లభించింది. ఈ స్థితిలో వచ్చే ఎన్నికల తర్వాత ఒకవేళ మహాఘట్ బంధన్‌కు తిరిగి మెజారిటీ లభించినా నితీశ్ ముఖ్యమంత్రి కాగలగటం తేలిక కాదు. ఇది తానే గాక, తన సామాజిక వర్గమైన కుర్మీలు, కొన్ని ఇతర చిన్న వర్గాలు ఆమోదించ గలది కాదు. అట్లా గాక ఒక వేల తాము ఈ లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి సహకరించిన పక్షంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలప్పుడు తాను మళ్లీ ముఖ్యమంత్రి కాగల అవకాశం వుంటుంది. ఇది గాక, ఇప్పటికే చర్చల్లో నలుగుతున్న మరొక కారణం కూడా కనిపిస్తున్నది. 'ఇండియా' కూటమి ఏర్పాటుకు చొరవ చూపింది నితీశ్ అన్నది తెలిసిందే. దానికి న్యాయంగా ఆలోచిస్తే కన్వీనర్ కావలసింది తనే. కాని, కాంగ్రెస్ పార్టీ ఒకవైపు ప్రతిపక్ష ఐక్యత కోసం "ఎటువంటి త్యాగం అయినా" చేయగలమని, తమకు బిజెపి నుంచి దేశాన్ని రక్షించడం తప్ప నాయకత్వంపై ఏ మోజూ లేదని అంటూనే, మరొక వైపు చదరంగాలు సాగించి ఖర్గేను కన్వీనర్ చేసింది. ఒకవేళ తమ కూటమి గెలిచినట్లయితే ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీయేనని పార్టీ నాయకులతో అనిపిస్తున్నది. ఇట్లా పలు విధాలుగా, కాంగ్రెస్ "త్యాగం" ఎటువంటిదో ఎన్నికల కన్న ముందే తెలిసిపోయింది. నితీశ్‌కే కాదు, 'ఇండియా' కూటమి భాగస్వాములు అందరికీ. కనుకనే వారందరూ కాంగ్రెస్‌ను ఏ విధంగా ముప్పుతిప్పలు పెడుతున్నారో చూస్తూనే వున్నాం. ఈ తరహా కాంగ్రెస్ రాజకీయాల మధ్య, మరొక స్థాయిలో అసలు రాజకీయ మంటేనే నగ్నమైన అధికార క్రీడగా మారిన కాలంలో, నితీశ్ నిర్ణయంపై ఈ నేపథ్యం, భవిష్యత్తు గురించిన అనిశ్చితి వంటివి ప్రభావం చూపి వుంటే ఆశ్చర్యం లేదు.

అదెట్లున్నా గత పదేళ్ళలో అయిదు సార్లు, పోయిన 2020 ఎన్నికల తర్వాతనే మూడుసార్లు వేర్వేరు ఐక్య సంఘటనలలోకి మారిన నితీశ్, ఆయారాం గయారాం రాజకీయాలను పరాకాష్ఠ స్థాయికి తీసుకు పోయారని మాత్రం అనక తప్పదు. ఆ విధంగా ఇది ఆయా నితీశ్, గయా నితీశ్ రాజకీయంగా మారింది. ఈ ఆదివారం నాడు మళ్ళీ ముఖ్యమంత్రిగా తొమ్మిదవ సారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత లేదా బిజెపి కూటమిలో తిరిగి రెండవసారి చేరిన వెనుక "తానిక ఎటూ వెళ్ళే ప్రసక్తిలే" దన్నారు. ఆ మాటకు వుండగల విశ్వసనీయత ఏమిటో చెప్పనక్కర లేదు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బట్టి ఏదైనా జరగవచ్చు, జరగకపోవచ్చు. ఈ సందర్భంలో కొన్ని విషయాలు చెప్పుకోవాలి. నితీశ్ నిర్ణయం పై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యానిస్తూ దేశంలో ఆయారాం గయారాంలు చాలా మంది వున్నారని, నితీశ్ మోసం చేయటంలో నిపుణుడని అన్నారు. ఊసరవెల్లితో పోలికను కాంగ్రెస్ నాయకులు మరి కొందరు తెచ్చారు. ఆ పార్టీ ఇంగ్లీషు పండితులు శశిథరూర్ అయితే స్నోలీ గాస్లర్ అనే అమెరికన్ ఇంగ్లీష్ పదాన్ని వాడుతూ నితీశ్ అంతకన్నా అథమం అన్నారు.

ఆ మాటకు అర్థం ఎంత మాత్రం నీతిలేని జిత్తులమారి రాజకీయ నాయకుడని, ఇంకా అనేక వ్యాఖ్యలు కూడా కాంగ్రెస్ వాదల నుంచి వినిపించాయి. ఇదంతా వినేందుకు బాగానే వుంటుంది. యథాతథంగా ఇవన్నీ సమంజసమైన విమర్శలే కూడా. కాని మన దేశంలో ఈ ఆయారాం గయారాం సంస్కృతిని ఆరంభించింది ఎవరు? 75 సంవత్సరాల ప్రజాస్వామ్యం తర్వాత దేశ రాజకీయాలు ఈ స్థితికి ఎందువల్ల పతన మయ్యాయి? మరొక స్థాయిలో బడుగు బలహీన వర్గాల ప్రత్యామ్నాయ రాజకీయాలు క్రమంగా స్థిరపడి పురోగమించడానికి బదులు ఏ కారణాల మూలంగా చిందర వందరగా తయారవుతున్నాయి? తాము బలపడి కాంగ్రెస్, బిజెపిలు రెండింటినీ శాసించడానికి బదులు ఆ రెండింటి మధ్య ఆటుపోట్లకు గురవుతున్నాయి? అన్నవి ఆలోచించవలసిన ప్రశ్నలు. ఆయారాం గయారాం సంస్కృతిని స్వయంగా కాంగ్రెస్ పార్టీయే ఇప్పటికి సరిగా 56 సంవత్సరాల క్రితం 1967లో హర్యానాలో మొదలు పెట్టిన విషయం అందరికీ తెలుసు. అప్పటి నుంచి వారు వివిధ రాష్ట్రాలలో , కేంద్రంలో తమ అధికారం కోసం ఎన్నెన్ని పార్టీలను ఎన్నెన్ని సార్లు చీల్చారో లెక్కించడం కూడా అసాధ్యం. విచిత్రమేమంటే, రాజీవ్ గాంధీ హయాంలో తామే పార్టీ ఫిరాయింపుల నిషేధం చట్టాన్ని చేసి కూడా తామే ఉల్లంఘిస్తూ పోయారు. ఇదే విద్యను ఇతర పార్టీలు కూడా నేర్చుకున్నాయి. తొలుత కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ విషయాలలో విఫలమై క్రమంగా ప్రజాదరణను కోల్పో సాగింది. ఆ కారణంగా అసెంబ్లీ, లోక్‌సభలలో మెజారిటీలను కూడా. కాని తనను తాను సరిదిద్దుకునే రాచమార్గానికి బదులు ఇతర పార్టీలను, సభ్యులను ప్రలోభపెట్టి చీల్చి అధికారం సంపాదించే వక్రమార్గాలను అనుసరించ సాగింది. ఈ జాడ్యం ఇతర పార్టీలకు వ్యాపించి మనం ఈ రోజున చూస్తున్న క్షీణ దశలోకి ప్రవేశించాము. ఇక బిజెపి అయితే ఈ విషయంలో ఎటువంటి సంకోచాలు చూపటం లేదు. అటువంటప్పుడు నితీశ్ గురించిన చర్చ అంతిమంగా గొంగట్లో తింటూ వెంట్రుకలను ఏరడం వంటిదే.

# ఆర్టీఐ లైవ్ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

## – చేసిన పాలకవీడు ఎమ్మార్వో శ్రీదేవి




పాలకవీడు, జనవరి 30(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం తహసీల్దార్ కార్యాలయం లో ఆర్టీఐ లైవ్ న్యూస్, ఆర్టీఐ నిఘా న్యూస్ మరియు సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 క్యాలెండర్ పాలకవీడు మండల ఎమ్మార్వో శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ, ప్రతి సమాచారాన్ని ప్రజలందరికి అందిస్తూ, ప్రజల అవసరాలు, ప్రభుత్వాల కు తెలియజేస్తూ సమాజాన్ని చైతన్య పరిచేవి పత్రికలు ఛానెల్స్ అని అన్నారు. సమాచార హక్కు చట్టం– 2005 ఆనేది సామాన్యుడికి వజ్రాయుధం లాంటిదని, అవినీతి, అక్రమాలు రూపు మాపడానికి ఇదొక గొప్ప చట్టమని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడు దరఖాస్తు ద్వారా అన్ని కార్యాలయాల నుండి సమాచారం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో శ్రీదేవి ఆర్ఐ చిలక రాజు నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, సోమయ్య, సంపత్ పత్రిక విలేకరులు నాగరాజు, నజీర్, రమేష్, చంటి, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# సత్యం, అహింసల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ



రాజాపేట, జనవరి 30(తీన్మార్ న్యూస్): సత్యం అహింసల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్ఫూర్తి ప్రదాత జాతిపిత మహాత్మా గాంధీ అని పలువురు స్పష్టం చేశారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాజపేట పట్టణ శాఖ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రం సందర్బంగా అయన పూలమాలవేసి నివాళులు అర్పించగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు ఫౌండేషన్ చైర్మన్ రేగు సిద్ధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాల్గొన్న పలువురు పెద్దలు మాత్మ గాంధీ దేశానికి చేసిన సేవ స్వాతంత్రోద్యమ వివరాలను తెలియజేస్తూ ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. అందుకోసం సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజులు నారికేల సమర్పణ చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ పూలతో మాత్మ గాంధీ పాదాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంచాల భద్రయ్య, ఊట్కూరి అశోక్ గౌడ్, జూకంటి ప్రవీణ్ కుమార్, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకల జస్వంత్, కాయితి బాల్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి,వెంకటేశం, సోమసాని రాజమల్లయ్య, అంకతి బాలయ్య, గొల్లపల్లి సాయి, పొన్న సంతోష్, ఎడ్ల బాలలక్ష్మి, బూత్కూరి నర్సిరెడ్డి, పుల్లంగారి పోచయ్య, గవ్వల సిద్దేశ్వర్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు,బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు,పుల్లూరి శ్రీని వాసులు, పెద్ది సంతోష్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, బుడమ సత్య నారాయణ, ఉప్పల రమేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో సామూహిక కుష్టు నివారణ ప్రతిజ్ఞ



రాజాపేట, జనవరి 30(తీన్మార్ న్యూస్): రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఏఎన్ఎం అనిత, ఆశా జయశ్రీ లు పాల్గొన్న వారందరిచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్తా, మంచాల భద్రయ్య, ఊట్కూరి అశోక్ గౌడ్, జూకంటి ప్రవీణ్ కుమార్, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకల జస్వంత్, కాయితి బాల్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వెంకటేశం, సోమసాని రాజమల్లయ్య, అంకతి బాలయ్య, నమిల మహేందర్ గౌడ్, ఐరేని నవీన్ కుమార్, గొల్లపల్లి సాయి, పొన్న సంతోష్, ఎడ్ల బాలలక్ష్మి, బూత్కూరి నర్సిరెడ్డి, పుల్లంగారి పోచయ్య, గవ్వల సిద్ధేశ్వర్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, బుడమ సత్యనారాయణ, ఉప్పల రమేష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. కుష్టు నివారణ చర్యలు, వ్యాధిగ్రస్తుల పట్ల ప్రజలు చేపట్టాల్సిన వివరాలను తెలియజేశారు.

# గుడిసె దగ్ధం పరామర్శించిన బిజెపి జిల్లా నేత






రాజాపేట, జనవరి 30(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, బసంతపురం గ్రామంలో నివాసముంటున్న వడ్లకొండ రాజు గుడిసె మంగళవారం ప్రమాదవశాత్తు దగ్ధం అవ్వగా బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం అందించారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని కోరారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మండలం ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, వడ్లకొండ శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే ఆదర్శమూర్తి మహాత్మా గాంధీ

## – జిల్లా కలెక్టర్ శశాంక




ఇబ్రహీంపట్నం, జనవరి 30(తీన్మార్ న్యూస్): దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన వారి త్యాగాలను గుర్తిస్తూ బావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ శశాంక నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ శశాంక పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు ఆర్పించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమర వీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30 న అమర వీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందని అన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి త్యాగం చేసి అమరులుగా నిలిచారని, వారి త్యాగాల ఫలితాలను నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రెవెన్యూ అధికారి సంగీత కలెక్టరేట్ సిబ్బంది, అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లను అరెస్టు



పాలకవీడు, జనవరి 30(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలం జానపాడు దర్గా ప్రాంతంలో తేది. 30.01.2024 నాడు మధ్యాహ్నం 3:30 గంటల సమయము లో నిజామాబాదు జిల్లా కు చెందిన అబ్దుల్ గఫార్ తండ్రి అహ్మద్, సంగారెడ్డి కృష్ణా రెడ్డి, మూలింటి సాయిలు, కెంపుల సాయిలు, గౌరారం విష్ణు వర్దన్ గౌడ్, ఉండవల్లి నానిబాబు లు జానపాడు దర్గా దర్శనానికి వచ్చి దర్శనం అనంతరం వక్ఫ్ బోర్డు కాంట్రాక్ట్ ఆఫీసు లో విశ్రాంతి తీసుకుంటు డబ్బులు పెట్టి పేకాట ఆడుచున్నారననే సమాచారం మేరకు పట్టుబడి చేసి వారి వద్ద నుండి రూ.5,250/–, పేక ముక్కలు స్వాదీన పరుచుకొని ఎస్సై లింగయ్య కేసు నమోదు చేశారు.

# నమిల గ్రామ పాలకవర్గం అభినందన వీడ్కోలు సభ





రాజాపేట, జనవరి 30(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, నమిల గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు అభినందన సభ మంగళవారం వట్టిపల్లి శ్రీనివాస గౌడ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సర్పంచి మేకల మమత, వార్డు సభ్యులను అభినందిస్తూ పాల్గొన్న పలువురు మాట్లాడారు. అనంతరం శాలువా, పూలమాలలు, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, ఉపసర్పంచి కాడిగళ్ల స్వామి, దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, కాయతి బాల్ రెడ్డి, నమిల హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మ గోవర్ధన్ రెడ్డి, పోశం గళ్ళ నవనీత, సోమవారం సరళ, బత్తిని కళ్యాణి, మంత్రి రాజు, గొట్టిపాముల పద్మ, సిల్వేరు శేఖర్, గవ్వల సిద్దేశ్వర్, మాయకోటి రాజు, యాకూబ్ పాష, బత్తిని సుధాకర్, బొమ్మగాని రేణుక, మార్కశివ, పులి రమేష్, పులి జహంగీర్, పులి సత్యనారాయణ, భాష్యం అశోక్, కారోబార్ యాకయ్య, అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ, తదితరులున్నారు.

# కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు



ఆసిపాబాద్ : పీటీజీ తెగలకు చెందిన వారంతా తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని, అప్పుడే సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించడం జరుగుతుందని కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు అన్నారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీవో సురేష్‌తో కలిసి పీటీజీ తెగలకు చెం దిన సంఘాల నాయకులు, పటేళ్లతో పీఎం జన్‌మన్ పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీటీజీ తెగలకు చెందిన ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన జన్‌మన్ పథకం లబ్ధి పొందాలంటే జిల్లాలోని పీటీజీ కులాల వారు తప్పనిసరిగా ఆధార్ కా ర్డు కలిగి ఉండాలన్నారు.

ఈ నెల 15వ తేదీలోగా జన్‌మన్ బ్యాంకు ఖాతా, కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని సూచించారు. ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ పథకం కింద హెల్త్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, గ్రామ పటేళ్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లపు విఘ్నేశ్ కు స్పూర్తి ఇంటర్నేషనల్ సర్వీస్ ఇండియా జాతీయ అవార్డు

**– వడ్డెర వృత్తిదారుల సమస్యలపై నిరంతరం కృషి**

ఇబ్రహీంపట్నం, జనవరి 30(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరం లోని ఆర్టిసి క్రాస్ రోడ్డు దగ్గర గల సిటీ కల్చరల్ సెంటర్ లో స్పూర్తి సర్వీస్ సోసైటి ఇండియా సంస్థ ద్వారా, వివిద సామాజిక స్వచ్చంద సేవా కార్యక్రమాలు చేయుచున్న వారిని గుర్తించి,వారికి హానరరీ డాక్టరేట్ అవార్డులు, భారత్ జాతీయ అవార్డులు సోమవారం సాయంత్రం ప్రధానం చేసారు. ఈ మధ్యకాలంలో వడ్డెర వృత్తిదారులు ఎదురు కోంటున్న సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషికి గాను, ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సమస్యలపై నిరంతరం కృషి గాను తెలంగాణ రాష్ట్ర వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ కు స్పూర్తి ఇంటర్నేషనల్ సర్వీస్ ఇండియా జాతీయ అవార్డు అందజేశారు. అందుకు తన సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేసిన ఓసిసిఐ న్యూఢిల్లీ సంస్థ చీఫ్ అడ్వజర్ గుంజి నరసింహా




రావు, స్పూర్తి సంస్థ నిర్వాహకుడు అధ్యక్షుడు ఆకుల రమేష్ లకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్, బిసి సంఘం జాతీయ అధ్యక్షులు సదానందం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# మూఢ నమ్మకాల నెపంతో ఒక వ్యక్తి హత్య

**– 14 మంది నిందితులకు జీవిత ఖైదు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 30(తీన్మార్ న్యూస్): నేడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినా, ఇంకా మూఢనమ్మకాలను నమ్ముతూ కొందరు అజ్ఞానంలో ఉండడం విచారకరం. అలాంటి వారికి చెంపపెట్టు లాంటి తీర్పు యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు విధించింది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూటకొండూరు మండలం, దిలావర్ పూర్ గ్రామానికి చెందిన సీసా యాదగిరి (85) ని మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో అదే గ్రామానికి చెందిన 15 మంది 2018 సంవత్సరం నవంబర్ నెలలో యాదగిరి ని దారుణంగా





చంపారు. మూటకొండూరు పోలీసులు నిందితులను అరెస్టు చేసి సెక్షన్ 147,148,452,302, ఆర్ డబ్ల్యూ 149 ఐపిసి కింద కేసు నమోదు చేసి, సరియైన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలం, మెడికల్ ఎవిడెన్స్ లో ఆధారంగా జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కే. మారుతీ దేవి, మంగళవారం 14 మంది (వీరిలో ఇద్దరు మహిళలు) నిందితులకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ. 1000/- రూపాయలు జరిమాన విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. వాస్తవానికి ఈ కేసులో 15 మంది నిందితులు కాగా వారిలో ఏ-14 కావిటి కర్ణాకర్, కేసు నడుస్తున్న కాలంలోనే మరణించారు. ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సయ్యద్ జమీల్, పోలీసులు, నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 30 : 8ఇంక్లైన్ కాలనీ సిఐటియు ఆఫీసులో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ( జేఏసీ ) సమావేశం నిర్వహించారు. ఉల్లి మొగిలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16న ఆల్ ట్రేడ్ యూనియన్, రైతు కార్మిక సంఘాలు, అన్ని ఫెడరేషన్లు, ప్రతిపాదించిన దేశవ్యాప్త సమ్మె ను బొగ్గు రంగంలో కూడా విజయవంతం చేయాలని, బొగ్గు పరిశ్రమ సమస్యల పరిష్కారానికి, ఈ సమ్మె కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బుర్ర తిరుపతి, ఐ ఎఫ్ టి యు, సంఘాల నాయకులు బంధు అశోక్, ఈ రాజేందర్ , టి రత్నకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఎండీఓ వంటి పరోక్ష పద్ధతులు, ఆదాయ భాగస్వామ్యం ద్వారా బొగ్గు గనుల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు ఉపాధి, బొగ్గు రంగానికి సంబంధించిన ఇతర అంశాలతో. సమ్మె డిమాండ్లలో బొగ్గు పరిశ్రమకు సంబంధించిన అంశాలను సింగరేణి కి సంబంధించిన



కాంట్రాక్ట్ కార్మికులకు కనీస అవసరాలు తీర్చడానికి కనీస వేతనం 26.000/- చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మీనారాయణ, జి రామన్న, డీ బుచ్చక్క, బండ పద్మ, వి రాజనర్సు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ పై సమావేశం

8 లైన్ కాలనీ జనవరి 30: మంగళవారం రోజున ఫిబ్రవరి 1 తేదీ నుండి వారం రోజుల పాటు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు అలాగే మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు వివరించే విషయాల పైన టీం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్ మరియు ఉత్తమ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశములో చర్చిన అంశాలు 2023-24 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా. 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ - యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థ లో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకొనుటకు కార్యాచరణ రూపొందించుటకు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**– నూతన అధ్యక్షుడిగా జి. బాలవర్ధన్**

పెబ్బేరు, జనవరి 30(తీన్మార్ న్యూస్): ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ను పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం విలేకరుల కార్యాలయంలో ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా జి. బాలవర్ధన్(హెచ్ ఎం టివి),ఉపాధ్యక్షులుగా గోపాలకృష్ణ (ముద్ర),ఎస్.కిరణ్ కుమార్, ప్రదాన కార్యదర్శి పరుష రాముడు (ఆంధ్రప్రభ) కోశాధికారిగా బి.రమేష్,ముఖ్య సలహాదారులుగా రవీందర్ గౌడ్, ప్రింట్ మీడియా ఇంఛార్జ్ గా అతీఖ్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా ఇంఛార్జ్ రాజేష్, సంయుక్త కార్యదర్శిగా రాజేందర్ శెట్టి, ఈశ్వర్ యాదవ్, ఎ.విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పెద్దింటి నందీశ్వర్,



చింతకాయల రమేష్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక మిత్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ అవార్డు గ్రహీతను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 30(తీన్మార్ న్యూస్): జిల్లాలోని యాదగిరిగుట్ట అగ్నిమాపక శాఖలో ఫైర్ మెయిన్ కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించి అంకితభావంతో విధి నిర్వహణలో ప్రత్యేక పాత్ర పోషించినందుకు యాదాద్రి గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా 2024 జనవరి 26 వ తేదీ 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న రామన్నపేట కి చెందిన లవణం నరేందర్ ను రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేష్, కోట సుధాకర్, గోదాసు శ్రీను, కొమ్ము శేఖర్, నోముల



ప్రవీణ్, పల్లపు రవి, మహేశ్వర అశోక్, గంగపురం శంకర్, మోటే క్రాంతి, లవణం సాయి, బర్ల స్వామి, మొహమ్మద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుడి దౌర్జన్యం

**– మహిళా రెవిన్యూ ఇన్స్పెక్టర్ పై దాడికి యత్నం**

జవహర్ నగర్, జనవరి 30(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల గబ్బిలాల పేట సర్వే నెంబర్ 292 లో అక్రమ నిర్మాణం చేపట్టడమే కాకుండా విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మిని విధి నిర్వహణకు అడ్డుపడుతూ దాడికి యత్నించాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రెవెన్యూ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం గబ్బిలాల పేట ప్రాంతంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసేందుకు రెవెన్యూ సిబ్బంది జెసిబి సహాయంతో కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అక్కడే ఉన్న అక్రమ నిర్మాణదారుడు మల్లేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి పై దాడికి ప్రయత్నించాడు. నా ఇల్లు ఎలా కొలుస్తావో చూస్తానని చెప్పి జెసిబి కి ఎదురుగా నిలబడి అడ్డుకునే ప్రయత్నం చేశాడు. అయినా ఎంతో ఓర్పుతో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. విధి నిర్వహణను అడ్డుకున్నందుకు అక్రమ దారుడు మల్లేష్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి తెలిపారు.




# గొర్రెల పైన హైనాల గుంపు దాడి

**– నష్టపోయిన బాధిత రైతులకు 7 లక్షల 70 వేల రూపాయల చెక్కు**

**– అందచేసిన ఫారెస్ట్ అధికారులు,సర్పంచ్లు**

యాచారం, జనవరి 30(తీన్మార్ న్యూస్): నందివనపర్తి గ్రామానికి చెందిన పార్వతమ్మ, తాటిపర్థి గ్రామానికి చెందిన బైకని అంజయ్య, అక్క తమ్ములు ఉమ్మడిగా గొర్రెల పెంపకంను నందివనపర్తి గ్రామములో చేస్తూ, జీవనోపాధి పొందుతున్న యాదవ కుటుంబాలు వాళ్ళ మంద పైన గత సంవత్సరనర్థం క్రితం హైనాల గుంపు 80 గొర్రెలను కొరికి చంపివేసాయి, అట్టి విషాద సంఘటన గురించి నందివనపర్తి సర్పంచ్ ఉదయ శ్రీ అప్పట్లో ఉన్న స్థానిక ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వినోద్, యాచారం సిఐ లింగయ్య, వెటర్నరీ కిరణ్ కుమార్, సర్పంచ్ రమేష్ కి సమాచారం చేరవేసీ స్థానిక ఎంక్వయిరీ అయిన నష్టపరిహారం డాక్టర్ కిరణ్ అంచనా వేసిన పిదప ఫారెస్ట్ అధికారులకు అందచేశారు. కానీ అట్టి నష్ట వివరణ పైన జిల్లా సంయుక్త వెటర్నరీ డాక్టర్ (జేడీ) ఒపీనియన్ ను ఫారెస్ట్ అధికారులు అడిగారు అని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి తెలియచేయడంతో అది తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేకర్ రెడ్డి, సర్పంచ్




రమేష్,జేడీ వద్దకు బాధిత రైతులను తీసుకెళ్ళి వివరించి రిపోర్ట్ తీసుకొని, మరల అరణ్య భవన్ డిఎఫ్ఓ కి అట్టి రిపోర్ట్ సర్పంచ్ ఉదయ శ్రీ, రమేష్, బాధిత రైతులు కలసి అందచేశారు. దాంతో అన్ని రకాల పరిశీలన చేసి ఫారెస్ట్ అధికారులు మంగళవారం రోజు ఫారెస్ట్ రేంజ్ అధికారి బావన సమక్షంలో నందివనపర్తి సర్పంచ్ ఉదయ శ్రీ,తాటిపర్థి సర్పంచ్ రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వినోద్ సమక్షంలో బాధిత రైతులకు 7 లక్షల 70 వేల రూపాయల చెక్ ను అందచేశారు. దాంతో అటవీ జంతువులు ఏమైనా నష్టం కలిగిస్తే మేము చర్యలు తీసుకుంటాము కానీ అటవీ ప్రాణాలకు ఇబ్బంది పెట్టకూడదు అని ఫారెస్ట్ అధికారులు తెలియచేశారు.

# బ్యాంక్‌లోన్ రిజెక్ట్ అయితే ఏం చేయాలంటే..

బ్యాంకు నుంచి రుణం తీసుకోవడం పెద్ద సవాలుగా మారుతుంది. అన్ని సందర్భాల్లోనూ రుణం దొరకడం అంత తేలికేమీ కాదు. కొందరికి ఎంత ప్రయత్నించినా అప్పు దొరకడం కష్టం అవుతుంది. అన్నీ సవ్యంగా ఉన్నాయి అనుకున్నప్పటికీ బ్యాంకులు రుణ దరఖాస్తును తిరస్కరిస్తోంది. ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు రుణగ్రహీత ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకుందాం. రుణ దరఖాస్తును తిరస్కరించేందుకు చాలా కారణాలుంటాయి. అంతకు ముందు తీసుకున్న రుణాల చెల్లింపు తీరు, ఆదాయాన్ని మించిన అప్పుల్లాంటివీ ఇందులో ఉంటాయి. రుణ దరఖాస్తు తిరస్కరించిన వెంటనే మళ్లీ కొత్తగా వేరే బ్యాంకులో దరఖాస్తు చేయకముందు చాలా విషయాలు సరిచేసుకోవాలి. మీ దరఖాస్తును బ్యాంకు ఎందుకు తిరస్కరించిందో కారణాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. రుణదాతలు కచ్చితంగా దీన్ని తెలియజేస్తారు. క్రెడిట్ స్కోరు 700 పాయింట్ల లోపు ఉన్నప్పుడు రుణ దరఖాస్తును ఆమోదించడం కష్టం. తగినంత ఆదాయం లేకపోవడం, ఇప్పటికే ఉన్న రుణాల వాయిదాలు మీ ఆదాయంలో 50-60 శాతానికి చేరడం, వాయిదాలను ఆలస్యంగా చెల్లించడం, ఉద్యోగంలో సమస్యలు, తాకట్టు పెట్టిన ఆస్తులకు సంబంధించి చట్టపరమైన చర్యల వంటి వాటివల్లా దరఖాస్తు తిరస్కరించే ఆస్కారం ఉంది. మీ క్రెడిట్ నివేదికలో తప్పుడు వివరాలూ కొన్నిసార్లు ఇబ్బందులు తెచ్చిపెట్టొచ్చు. రుణ తిరస్కరణ ఎదురుకాకుండా చూసుకునేందుకు ఆరోగ్యకరమైన రుణ చరిత్రను నిర్వహించడం ఎంతో కీలకం.



వాయిదాలను సకాలంలో చెల్లించాలి. 750కి మించి క్రెడిట్ స్కోరున్నప్పుడు రుణ దరఖాస్తును సులభంగా ఆమోదిస్తారు. తక్కువ స్కోరు వల్లే రుణం లభించలేదు అని తేలితే.. ముందుగా స్కోరును పెంచుకునేందుకు ప్రయత్నించాలి. చిన్న మొత్తంలో ఉన్న అప్పులను పూర్తిగా చెల్లించేందుకు ప్రయత్నించండి. దీనివల్ల మీ క్రెడిట్ స్కోరు క్రమంగా పెరుగుతుంది. వ్యక్తిగత గుర్తింపు ధ్రువీకరణ, చిరునామా, సంతకం, పాన్, ఆధార్ ఇలా పలు వివరాలను రుణ దరఖాస్తుతో పాటు జత చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు సాధారణంగా ఇవన్నీ రుణదాతల యాప్‌లోనే అప్‌లోడ్ చేయాల్సి వస్తుంది. వీటిలో ఏ చిన్న పొరపాటు గుర్తించినా, రుణ దరఖాస్తు ఆమోదం పొందదు. కాబట్టి, ముందుగానే ఈ వివరాలు సరిచూసుకోవాలి.

## సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం
# పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం



చిత్తూరు: స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని జగన్ సర్కార్ ప్రతిసారీ ప్రకటనలు గుప్పిస్తోంది. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్ముని మాటలను స్ఫూర్తిగా తీసుకున్నామని గొప్పలు చెబుతోంది. ఈ క్రమంలో 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' తరహా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అంటోంది. గ్రామాల్లోని సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ వేగం, నిర్మించిన వాటి నిర్వహణ చూస్తే ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకుల మాటలు, చేతలకు పొంతన లేదని ఇట్టే అర్థమవుతోంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడటం అంటే ఇదేనా? అన్న ప్రశ్నలు రాక మానవు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. స్వచ్ఛభారత్ కింద కేంద్రం ఇచ్చిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించారు. ఈ అంశంపై అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబు తరచూ సమీక్షలు నిర్వహించడంతో యంత్రాంగం ఉరుకులు పరుగులు పెట్టింది. ఆగమేఘాలపై పనులు పూర్తి చేయించి బిల్లులు కూడా మంజూరయ్యేలా అప్పటి ప్రభుత్వం చొరవ చూపింది. ఫలితంగా పల్లెల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన చాలావరకు తగ్గింది. అదే ఒరవడిని ప్రస్తుత పాలకులూ కొనసాగించి ఉంటే జగన్ చెప్పిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కల సాకారమయ్యేది. గ్రామాల్లో కొందరి ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించుకునేంత స్థలం లేకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని నిర్ణయించారు. కేంద్రం కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. రూ.3 లక్షల వ్యయమవుతుందని అంచనా వేయగా 70 శాతం కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్రం చెల్లించేలా అంగీకారం కుదిరింది. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా అప్పట్లో 1,001 పనులు మంజూరయ్యాయి. ప్రస్తుత చిత్తూరు జిల్లాలో 488 చోట్ల నిర్మాణాలు మొదలుపెట్టారు. తెదేపా పాలనలో కొన్నిచోట్ల పూర్తయ్యాయి. ఈలోపు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పనుల్లో వేగం తగ్గింది. ఇప్పటివరకు 323 సామూహిక మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. రూ. 14.64 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేయగా 18 శాతం అంటే కేవలం రూ. 2.65 కోట్లు ఖర్చు చేశారు. పనుల పరంగా చూస్తే 66 శాతం జరిగినట్లు ఉన్నతాధికారులకు నివేదించడం గమనార్హం. ఈ లెక్కలు చూస్తే ఎంత డొల్లతనం ఉందో అర్థమవుతోంది. మరోవైపు సామూహిక మరుగుదొడ్లు నిర్మించిన చోట వాటికి తాళాలు వేశారు. నీటి సదుపాయం లేకపోవడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడిచినట్లయింది. చేసిన పనులకు బిల్లులు రానందున పలువురు గుత్తేదారులు పంచాయతీరాజ్ సిబ్బందికి తాళాలు ఇవ్వలేదు. సిమెంటు, ఇసుక, కంకర, ఇటుకల ధరలు గణనీయంగా పెరగడంతో పలువురు మధ్యలోనే పనులు వదిలేశారు. ప్రస్తుత రేట్లకు అనుగుణంగా వ్యయాన్ని పెంచితే పునః ప్రారంభిస్తామని సమాధానమిస్తున్నారు.

# దారంతా దారుణమే!



అమరావతి:అమరావతి నుంచి తుళ్లూరు వెళ్లడానికి సరైన రోడ్డు లేదు. మద్దూరు వద్ద వంతెన లేదు. వర్షం వస్తే రాకపోకలు నిలిచిపోతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని రూ.44కోట్లు మంజూరు చేసి మద్దూరు వంతెన నిర్మాణం ప్రారంభించాం. ఆ రోడ్డు కూడా వేశామని పెదకూరపాడు ఎమ్మెల్యే శంకరరావు జూన్‌లో సీఎం జగన్ క్రోసూరు పర్యటన సందర్భంగా బహిరంగ సభ వేదికగా గొప్పలు చెప్పారు. ప్రస్తుత పరిస్థితి: పెదమద్దూరు వద్ద వంతెన నిర్మాణం ఏడాది కిందట ప్రారంభమైనా ఇంకా పూర్తికాలేదు. మూడు నెలలుగా పనులు కూడా అర్ధంతరంగా ఆగిపోయాయి. ప్రస్తుతం ఉన్న చప్టా ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి. కొద్దిపాటి వర్షం వచ్చి వాగులో ప్రవాహం మొదలైతే రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇదీ అమరావతి-విజయవాడ మార్గంలో పెదమద్దూరు వంతెన దుస్థితి. అక్కడక్కడా కల్వర్టుల నిర్మాణం తప్ప రోడ్డు నిర్మాణం ఇంకా ప్రారంభమే కాలేదు. నిధులు మంజూరై పనులు మొదలైనందున భారీ గోతులు పడినా మరమ్మతు చేసే పరిస్థితి లేదు. గోతుల రోడ్డులోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. అమరావతి- విజయవాడ రహదారిలో తుళ్లూరు నుంచి అమరావతి వరకు 20 కి.మీ రహదారి అభివృద్ధికి రూ.44.18 కోట్లు మంజూరయ్యాయి. పెదమద్దూరు వద్ద వాగుపై నూతన వంతెనతో పాటు రోడ్డు విస్తరణలో భాగంగా కల్వర్టులు నిర్మించాలి. రెండేళ్ల కిందట నిధులు మంజూరైనా ఏడాది తర్వాత పనులు ప్రారంభించారు. కల్వర్టులు, పెదమద్దూరు వంతెన నిర్మాణం ప్రారంభించినా ఒక అడుగు ముందుకు.. మూడడుగులు వెనక్కి అన్న చందంగా పనులు జరుగుతున్నాయి. రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 14 నెలలు పూర్తయినా విస్తరణ పనులు ప్రారంభం కాలేదు. ఇక్కడి పనులు నత్తతో పోటీ పడుతుండడం, నది నుంచి ఇసుక రవాణా చేసే భారీ లారీలు ఈ మార్గంలో రాకపోకలు సాగించడంతో రోడ్డు అధ్వానంగా మారింది. వర్షాకాలంలో గోతుల మధ్య రోడ్డు వెతుక్కోవాల్సిన దుస్థితి. వాస్తవం ఇలా ఉంటే నేతల మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. ప్రపంచ పర్యాటక కేంద్రం, పంచారామ క్షేత్రంగా విరాజిల్లుతున్న అమరావతికి పర్యాటకులు, భక్తులు విజయవాడ వైపు నుంచి పెద్దసంఖ్యలో వస్తుంటారు. దీంతోపాటు సత్తెనపల్లి, పల్నాడు వైపు నుంచి వచ్చేవారు రాజధాని అమరావతి, హైకోర్టు, సచివాలయానికి ఈమార్గంలోనే ప్రయాణిస్తున్నారు. నాలుగేళ్లుగా ఈ రహదారిలో ప్రయాణించే వారు నరకం అనుభవిస్తున్నారు. ఈ మార్గంలో తిరిగే విజయవాడ, గన్నవరం డిపో ఆర్టీసీ బస్సులు సైతం తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. దీంతో ప్రయాణికులకు సమయానికి బస్సులు రాని పరిస్థితి. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ సురేష్‌ను వివరణ కోరగా వర్షం పడిన రోజు మాత్రమే వంతెన నిర్మాణ పనులు నిలిపివేస్తున్నారన్నారు. గుత్తేదారు వేరేచోట నిర్మాణ పనుల్లో ఉండడం వల్ల సిబ్బంది కొరతతో రహదారి నిర్మాణం ఇంకా చేపట్టలేదని చెప్పారు.

# మహమ్మారి ముంచుకొస్తోంది.. మనమెంత సన్నద్ధం




రాజమహేంద్రవరం: కొవిడ్ కొత్త వేరియంట్‌పై జాగ్రత్తగా ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రధాన ఆసుపత్రుల్లో అధికారులు అప్రమత్తమవుతున్నారు. గతంలో కొవిడ్ సేవలందించిన ఆసుపత్రుల్లో పరీక్షలు, మందులు, పడకలు, వెంటిలేటర్లు, ఆక్సిజన్, వైద్యులు, సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు. కొవిడ్ అప్రమత్తత నేపథ్యంలో రాజమహేంద్రవరం, కాకినాడ జీజీహెచ్‌ల్లో ప్రత్యేక వార్డులను అందుబాటులోకి తెచ్చారు. కాకినాడలో 20 ఐసీయూ, 30 ఆక్సిజన్, మరో 10 సాధారణ పడకలతో కూడిన ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. కొవిడ్ లక్షణాలకు సంబంధించి ఇచ్చే అన్ని రకాల ఔషధాలను ఉంచారు. రాజమహేంద్రవరంలో పది పడకల ప్రత్యేక ఐసీయూ వార్డును సిద్ధం చేశారు. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి కొవిడ్ సమయంలో గత అను భవాలను దృష్టిలో పెట్టుకుని మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. గతంలో వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరాకు సంబంధించి కొన్నిచోట్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని అధిగమించేలా అధికారులు చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది. కాకినాడలో 50కేఎల్ లిక్విడ్ ఆక్సిజన్, 1000 ఎల్‌పీఎం పీఎస్‌ఐ ఆక్సిజన్ ప్లాంటులు అందుబాటులో ఉన్నాయి. రాజమహేంద్రవరం సర్వజన ఆసుపత్రిలో 16 కేఎల్ లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటు, 1000 ఎల్‌పీఎం పీఎస్‌ఐ ఆక్సిజన్ ప్లాంట్లు ఉన్నాయి. ఇక్కడ 350 పడకలకు ఆక్సిజన్ సదుపాయం ఉంది. రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పీఎస్‌ఐ ప్లాంటు పనితీరును ఇప్పటికీ నిర్ధారించలేదు. ప్రస్తుతం జలుబు, దగ్గు, గొంతునొప్పి, న్యుమోనియా, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో జీజీహెచ్‌లకు రోగులు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాకినాడ జీజీహెచ్‌లో రోజుకు అయిదు వేల పరీక్షలు చేయగల సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ఇక్కడ రోజుకు పది నుంచి 15 నమూనాలను పరీక్షిస్తున్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో రోజుకు 500 పరీక్షలు చేసే ఆర్టీపీసీఆర్ ల్యాబ్ అందుబాటులో ఉంది. ఈ ల్యాబ్‌లో కిట్లకు సంబంధించి ఇండెంట్ పెట్టారు. త్వరలోనే పరీక్షలు ప్రారంభించనున్నట్లు ఆర్‌ఎంవో డాక్టర్ నసీరుద్దీన్ తెలిపారు. అమలాపురంలోని ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌లో పరీక్షలు ప్రారంభించాల్సి ఉంది. 280 వెంటిలేటర్లున్నాయి. వాటి పనితీరును తనిఖీ చేసి సిద్ధం చేయాలి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో 110 వెంటిలేటర్లు, వంద వరకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, మరో వంద సిలిండర్లున్నాయి. ఆసుపత్రి ఆధునికీకరణ సమయంలో వీటిని ఒకే గదిలో చెల్లాచెదురుగా పడేసి ఉంచడంపై అప్పట్లో విమర్శలొచ్చాయి. పరికరాలన్నీ పనిచేస్తున్నాయా లేదా అనే దానిపై చర్యలు చేపట్టాలి.

# అరటి తోట ధ్వంసం.. రూ.40 లక్షల నష్టం



కర్నూలు : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో ఆరెకరాల పొలంలోని అరటి తోటను అధికార పార్టీ నేతలు సుమారు 30 మంది ధ్వంసం చేశారు. ఈ ఘటన బాధితుడు ఖాద్రి రమణగౌడ్ మాట్లాడుతూ తాను రామసుబ్బయ్య దగ్గర 2022లో మూడేళ్ల కాలానికి ఆరెకరాలు కౌలుకు తీసుకున్నట్లు చెప్పారు. కౌలు ఒప్పందం 2025 ఏప్రిల్ నెలాఖరు వరకు ఉందని.. కౌలుకు ఇచ్చిన కొద్ది రోజులకే రామసుబ్బయ్య ఆ పొలాన్ని బగ్గి వీరారెడ్డి, మేకల పావని అనే వారికి ఒక్కొక్కరికి మూడెకరాల చొప్పున అమ్మేశారని చెప్పారు. పొలాన్ని కొనుగోలు చేసిన వీరారెడ్డి, పావనిలు పొలాన్ని ఖాళీ చేయాలని తనను కోరారని.. కౌలు సమయం ఉందని, అరటి పంట కోసం భారీగా పెట్టుబడి పెట్టానని చెప్పడంతో కొద్దిరోజులు నిరీక్షించారని చెప్పారు. కౌలు సమయం పొడిగించాలని, గుత్త చెల్లిస్తానని చెప్పినా వారు నిరాకరించంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించానని తెలిపారు. ఈ క్రమంలోసుమారు 30 మంది వ్యక్తులు ఆరెకరాల్లోని పంటను ధ్వంసం చేశారని.. రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా బాధిత రైతు, ప్రస్తుత భూ యజమాని ఇద్దరూ వైకాపాకు చెందిన వారే కావడం గమనార్హం. గతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పొలంలో కరెంటు పెట్టి తనను చంపేందుకు ప్రయత్నించారని రమణగౌడ్ ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్తు వైరును పొలంలో పెట్టారని... చూసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. సోమవారం కొందరు పంట ధ్వంసం చేస్తుండగా తన కుమారుడు వారిని చూశారని.. పొలంలోకి అడుగుపెడితే పీక కోయండంటూ కొందరు అరవడంతో భయపడి అక్కడి నుంచి వచ్చేశారని ఆరోపించారు. పంట ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు పత్రం రాసి బండి ఆత్మకూరు పోలీసులకు ఇస్తే వారు కనీసం తీసుకోలేదని రమణగౌడ్ ఆరోపించారు. ఇది సివిల్ వివాదమని, న్యాయస్థానానికి వెళ్లి తేల్చుకోవాలని సూచించారంటూ కన్నీరుమున్నీరయ్యారు. చట్టబద్ధంగా అగ్రిమెంటు రాసుకుని, కౌలు కార్డు కూడా తీసుకుని, ఇ-క్రాప్‌లోనూ తాను కౌలుకు తీసుకున్నట్లు రాయించుకుని సాగు చేస్తున్నానని చెప్పారు. పంట మొత్తం ధ్వంసమై తీవ్రంగా నష్టపోయినా పోలీసులు నిందితులపై కేసు నమోదు చేయలేదని చెప్పారు. దీనిపై బుధవారం ఎస్పీని ఆశ్రయిస్తానని పేర్కొన్నారు. ఈ విషయమై బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ కౌలు పొడిగింపు వివాదం ఇప్పటికే న్యాయస్థానంలో ఉందని.. అందుకే ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని చెప్పామన్నారు.

# అడిగితే నేరమా.. కదిలితే నిర్బంధమా..



గుంటూరు : కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరసనను వివిధ రూపాల్లో తెలియజేస్తున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ధర్నాలు చేయడంతో పాటు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు తామెందుకు సమ్మె చేస్తున్నామనే విషయాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు. సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడిగితే అరాచకంగా కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారని, నిరసనకు కదలితే నిర్బంధిస్తున్నారని విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెని కొనసాగిస్తామని నినాదాలు చేశారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు 8వ రోజూ ధర్నా నిర్వహించారు. రోడ్డు పక్కన వంటా- వార్పు నిర్వహించారు. తాడికొండలో అంగన్‌వాడీల ఆందోళనకు తెదేపా, జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. తాడికొండ నియోజకవర్గ సీపీఐ సమన్వయకర్త ముప్పాళ్ల శివశంకరరావు, మండల తెదేపాఅధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు మేడికొండూరు, ఫిరంగిపురంలో అంగన్‌వాడీల ధర్నా శిబిరాలను సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. మేడికొండూరు ప్రధాన కూడలిలో అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. రాజధాని ప్రాంతం తుళ్లూరులో అంగన్‌వాడీ సిబ్బంది ప్రభుత్వ వైఖరికి నిరసనగా జోలె పట్టి బిక్షాటన చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వేసిన తాళాల తొలగింపు కార్యక్రమాన్ని ఐసీడీఎస్ పర్యవేక్షకులు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కొనసాగించారు.

# చీకట్లో మరమ్మతులు.. నాణ్యతకు తిలోదకాలు..!



కూర్మన్నపాలెం:జీవీఎంసీ అధికారులు మరమ్మతు పనుల పేరిట ప్రజాధనాన్ని గుత్తేదారులకు దోచిపెడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా గుత్తేదారులు హడావుడిగా పనులు చేస్తూ.. నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేస్తున్నారు. పనుల ప్రాంతంలో కనీసం అధికారుల పర్యవేక్షణ లేకుండా... గుత్తేదారులు చక్రం తిప్పుతున్నారు. కూర్మన్నపాలెం సమీప వడ్లపూడి ప్రధాన రహదారిలో ఎక్కడికక్కడ గోతులు ఏర్పడడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు అందడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. పనులు దక్కించుకున్న గుత్తేదారుడు మంగళవారం రాత్రి మరమ్మతులు ప్రారంభించారు. రోడ్డుపై ఉన్న గోతుల్లో నీరు చేరి ఉన్నా... అవేమీ పట్టించుకోకుండా బీటీ లేయర్ వేస్తున్నారు. కనీసం జీవీఎంసీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంపై స్థానికులు నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు సమాచారం లేకుండా పనులు చేపట్టడంతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించి... ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పనులు పర్యవేక్షించాలని నివాసితులు కోరుతున్నారు. గతంలో రూ.51 లక్షలు వెచ్చించినా: ఇదే రహదారికి మూడేళ్ల కిందట రూ.51 లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టారు. రహదారిని మూడు భాగాలుగా విభజించి రూ.20 లక్షలు, రూ.20 లక్షలు, రూ.11 లక్షలు వేర్వేరుగా మంజూరు చేశారు. అలా మూడుసార్లు చేపట్టిన పనులకు ఎమ్మెల్యే మూడుసార్లు శంకుస్థాపనలు చేశారు. మరమ్మతులు పూర్తయిన కొద్ది నెలలకే మళ్లీ రోడ్డుపై గోతులు ఏర్పడ్డాయి. నాటి నుంచి ప్రజలు గోతుల దారిలోనే ప్రయాణిస్తూ.. అవస్థలు పడ్డారు. మళ్లీ ఇప్పుడు నామమాత్రంగానే పనులు చేపట్టడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మొత్తంలో నిధులు వృథా చేస్తున్నా.. పూర్తిస్థాయిలో రహదారి నిర్మించకపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల గుండెల్లో టవర్ల గునపం



నంద్యాల: 'విద్యుత్తు' పనులు పచ్చటి పొలాల్లో మంటలు రేపుతున్నాయి. లైన్ల ఏర్పాటుకు భారీ టవర్ల నిర్మాణం పేరుతో పంటలు ధ్వంసం చేస్తున్నారు. భూసేకరణ చేయకుండా.. రైతుల అనుమతి తీసుకోకుండానే పొలాల్లో పనులు చేపడుతున్నారు. సాగులో ఉన్న పంటలను యంత్రాలతో తొక్కిస్తున్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల తీరుతో దిగుబడులు చేతికందకుండా పోతున్నాయని కర్షకులు వాపోతున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని.. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నంది పాడు నుంచి కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఉన్న పవర్ గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్ వరకు టవర్లు ఏర్పాటు చేయాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇందులో భాగంగా 765 కేవీ డబుల్ సర్క్యూట్ లైన్ పనులు చేపడుతున్నారు. తిమ్మనాయునిపేట సమీపంలో ఏర్పాటు చేసిన సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తయ్యే రెండు రకాల విద్యుత్తును రెండు భారీ లైన్ల ద్వారా నన్నూరు వద్ద ఉన్న ట్రాన్స్‌మిషన్ కేంద్రానికి అనుసంధానం చేయాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇక్కడి నుంచి రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల అవసరాలకు విద్యుత్తును పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లి, పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు మండలాల్లోని సుమారు 30 గ్రామాల పరిధిలో 112 కి.మీల పొడవున టవర్లు నిర్మించి ప్రత్యేక లైను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. టవర్ల ఏర్పాటుకు గుర్తించిన భూముల్లో పనులు ప్రారంభించారు. పాణ్యం మండలం మద్దూరు, అనుపూరు, బలపనూరు, కౌలూరు, కొండజూటూరు, దుర్వేసి, గడివేముల ప్రాంతాల్లో మార్కింగ్ వేస్తున్నారు. టవర్ల నిర్మాణానికి కనిష్ఠంగా ఏడు సెంట్ల భూమి అవసరం అవుతుంది. ఇందుకోసం పొక్లెయిన్లతో పొలాల్లో ఇష్టానుసారం తవ్వేస్తున్నారు.

# అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కానీయద్దు




నరసరావుపేట: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం దుర్వినియోగం కాకుండా చూడాలని కలెక్టర్ శివశంకర్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చట్టాన్ని అవసరమైన పరిస్థితుల్లోనే వినియోగించేలా కమిటీ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మూడేళ్లలో చట్టం కింద ఎక్కువగా కేసులు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలని చెప్పారు. మంచి వాతావరణం ఏర్పడేలా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని తెలిపారు. కమిటీ సభ్యులకు అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కల్పించేందుకు నిష్ణాతులైన వక్తలతో తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సభ్యులు కోటప్పకొండలో దుకాణ సముదాయంలో ఎస్సీలకు దుకాణాలు కేటాయించాలని కోరారు. రెంటచింతల పొలం విషయంలో వేసిన విచారణపై ప్రశ్నించారు. ఎండుగుంపాలెం గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, ఈ కారణంగా ఆటో ఛార్జీలు ఎక్కువ చెల్లించాల్సి వస్తోందని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఓబుల్‌నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన శోభ సంతరించుకోనున్న తాలిపేరు ప్రాజెక్టు



చర్ల :చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు రంగుల కల ఎట్టకేలకు నెరవేరనుంది. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం సుదీర్ఘకాలం తర్వాత పదిహేడేళ్లకు మళ్లీ ఈ ప్రాజెక్టు నూతన రంగుల శోభతో అలరించనుంది. ఎట్టకేలకు ఇందుకోసం రూ. 1.50 నిధులు మంజూరయ్యాయి. ప్రాజెక్టుకు ప్రతి అయిదేళ్లకోసారి రంగులు వేయాల్సి ఉన్నా.. కొన్నేళ్లుగా నిధుల లేమితో ఆ ఊసే లేకుండా పోయింది. ఫలితంగా ప్రాజెక్టు కళా విహీనంగా మారింది. దీంతో పాటు విలువైన వస్తువులు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా హయస్టు వంతెనకు రంగులు వేయకపోవడంతో సామాగ్రి తుప్పు పట్టే స్థితికి చేరింది. ఈ వంతెన అంతా ఇనుముతో కూడుకోవడంతో అది తుప్పుపట్టి నాణ్యత కోల్పోయే పరిస్థితి నెలకొంది. దీనిపై 'ఈనాడు' వరుస కథనాలనూ ప్రచురించింది. 17ఏళ్లగా రంగులు వేయకపోవడంతో రైతుల వరప్రదాయినికి భవిష్యత్తులో జరగనున్న నష్టంపై విశ్లేషనాత్మక కథనాలూ ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ప్రభుత్వం రంగులకు నిధులు మంజూరు చేసింది. తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం తర్వాత 2006లో చివరిసారిగా రంగులు వేశారు. ప్రాజెక్టుకు రంగుల ఆవశ్యకతపై అధికారులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఏళ్లతరబడి నిధుల మంజూరుకు నోచుకోలేదు. డ్యామ్ సేఫ్టీ సెల్ అధికారులు తమ పరిశీలనలో ఈ ప్రాజెక్టుకు రంగులు వేయాలని అధికారులకు సూచనలు చేశారు. రంగులు వేయకుంటే దాని రక్షణపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరికలు చేశారు. దీంతో ప్రాజెక్టు అధికారులు ఆ నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఇంకా జాప్యం చేస్తే ప్రాజెక్టులో ముఖ్యమైన ఇనుప సామాగ్రి నాణ్యత కోల్పోయి ప్రాజెక్టు రక్షణపై ప్రభావం తప్పదని నివేదికలో పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వం ప్రాజెక్టుకు రంగులు వేసేందుకు రూ. 1.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో హయస్టు వంతెనతో పాటు గేట్లు, కింద వంతెనకు సైతం పూర్తిస్థాయిలో రంగులు వేయనున్నారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెంగర్ ప్రక్రియ పూర్తిచేసిన అధికారులు అగ్రిమెంట్‌ను సైతం పూర్తిచేశారు. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. అనంతరం రెండు నెలల్లో పనులు పూర్తి చేయనున్నారు. ఎట్టకేలకు ప్రాజెక్టు కొత్త కళను సంతరించుకోనుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అసంపూర్తిగా పల్లె దవాఖానా నిర్మాణం



సత్తుపల్లి :మారుతున్న జీవనశైలితో గ్రామాల్లో మధుమేహం, రక్తపోటు బాధితుల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు మూత్రపిండాలు, గుండె, క్యా న్సర్ వంటి ప్రమాదకర జబ్బులు వెలుగుచూస్తున్నాయి. ప్రాథమిక దశలో ఈ వ్యాధులను గుర్తించి తగిన మందులు వాడకపోవడంతో ప్రాణాల మీదకు వస్తున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం 'పల్లె దవాఖానాలు' ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ఎంఎఫ్ పథకం కింద జిల్లాలో 75 పల్లె దవాఖానాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఏడాది దాటుతున్నా పనులు సగమే పూర్తయ్యాయి. కొన్నిచోట్ల స్థలం లేక పనులు మొదలుకాలేదు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటి నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు వైద్యులను నియమించాలని గ్రామీణులు కోరుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కిష్టారం, ముద్దునూరు, బిల్లుపాడు, పుల్లయ్యబంజర్, లంకపల్లి, టేకులపల్లి, లింగగూడెం, భవన్న పాలెం, కందుకూరు, కుంచపర్తి, వెంకటాపురం గ్రామాల్లో ఆస్పత్రులు న్నాయి. నిర్మాణాలు పూర్తయి బిల్లులు చెల్లించడంతో పనులు చేపట్టిన గుత్తేదారు వైద్యశాఖకు అప్పగించగా ఈ పదకొండు ఆస్పత్రుల్లో వైద్యసేవ లు ప్రారంభించారు. ఒక్కో దవాఖానాలో వైద్యుడు, పీహెచ్ ఎన్, ఇద్దరు సిబ్బంది సేవలు అందిస్తున్నారు. మరో 22 భవనాలు పూర్తయినా ఆఖరి బిల్లులు చెల్లింపుకాకపోవడంతో వైద్యశాఖకు అప్పగించలేదు. ఇక వివిధ దశల్లో 36 భవన నిర్మాణాలు ఉన్నాయి. మధిర మండలం బనిగండ్లపాడు, మర్లపాడు, కొణిజర్ల మండలం తీగల బంజర, చిన్నగోపతి, పెద్దగోపతి, రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామాల్లో స్థలం గుర్తించకపోవడంతో పనులే ప్రారంభిం చలేదు. ఏడాది కిందట నిధులు మంజూరైనా భవన నిర్మాణాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సకాలంలో బిల్లుల చెల్లిస్తే నిర్మాణాలు పూర్తయ్యేవని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే మిగిలిన పల్లె దవాఖానాల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి.

# తప్పులు లేకుండా దరఖాస్తుల ఎంట్రీ

నర్సాపూర్: ప్రజాపాలన దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ రమేష్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. నమోదులో ఏ సందేహం ఉన్న సంబంధిత అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీఓ గణేశ్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మీ నారాయణ, ఏపీఓ మహిపాల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు. కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజాపాలన దరఖాస్తులు తప్పులేకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ రమేష్ హెచ్చరించారు. సోమవారం కౌడిపల్లి ఎంపీడీఓ, ఎంఆర్‌సీ కార్యాలయాలలో ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. ప్రతి గ్రామపంచాయతీకి కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించుకోవాలన్నారు. రెండు రోజులుగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ అనుకున్న స్థాయిలో జరగడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీఓ కలీముల్లా, ఆర్ఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జీలకు దండిగా రుణాలు

మెదక్: జిల్లాలో 13,222 ఎస్‌హెచ్‌జీ(సెల్ఫ్ హెల్ప్ (గ్రూపు) గ్రూపులు ఉండగా వాటిలో 1,37,853 మంది సభ్యులు ఉన్నారు. ఈ ఏడాది రుణ పంపిణీ లక్ష్యం రూ.491.81 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.400.24 కోట్ల వరకు అధికారులు అందజేశారు. ఇది 81.24 శాతంగా నమోదైంది. మిగతా రూ.91.57 కోట్ల రుణాలను మార్చిలోపు అందజేస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఈసారి 6,520 మంది సభ్యులతో చిన్నపాటి కుటీర పరిశ్రమల ఏర్పాటు చేయాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటి వరకు 5,280 మందితో పెట్టించారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు, 21 మండలాలు ఉన్నాయి. మున్సిపాలిటీల్లో మెప్మా (గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్) ఆధ్వర్యంలోనూ ఎస్‌హెచ్‌సీలకు రుణాలు అందుతున్నాయి. ఒక్కో సభ్యురాలు తాను నిర్వహించే వ్యాపారం ఆధారంగా రూ.లక్ష నుంచి 4 లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు అందుకుంటోంది. దీంతో స్వయం ఉపాధి యూనిట్లు, చిన్నతరహా పరిశ్రమలు, ఇంటర్నెట్ కేంద్రాలు, అలంకరణ వస్తు విక్రయాలు, దుస్తుల విక్రయం, దర్జీ దుకాణాలు, కిరాణా దుకాణాలు, బ్యాంగిల్ స్టోర్స్ వంటి దుకాణాలను ఏర్పాటు చేసుకుని మహిళలు ఆదాయాన్ని గడిస్తున్నారు. 60 నెలల సులభ పద్ధతిలో రుణాన్ని చెల్లిస్తున్నారు. మిగిలిన డబ్బుతో పిల్లల చదువులకు, వ్యవసాయ పెట్టుబడికి, కుటీర పరిశ్రమల విస్తరణ, కుటుంబ అవసరాలకు వెచ్చిస్తున్నారు. జిల్లాలోని మనోహ రాబాద్ మండలంలో 122 శాతం రుణాలు అందాయి. నర్సాపూర్ 97, తూప్రా89 శాతం కాగా, కొన్ని మండలాల్లో 80 శాతం,




మరికొన్నింటిలో 75 శాతం రుణ లక్ష్యాన్ని అందుకున్నాయి. నిర్దేశించిన గడువులోగా వంద శాతం పూర్తి చేసేలా ముందుకు సాగుతున్నారు. మెప్మా/సెర్ప్ ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు పొంది స్వయం సహాయక గ్రూపుల్లోని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నారు. స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకొని కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. ఈ ఏడాది బ్యాంకు లింకేజీ రుణాలను 81 శాతం పొందారు. మార్చి వరకు సమయం ఉండటంతో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామనిఅధికారులు చెబుతున్నారు. ఈ వార్షిక సంవత్సరం స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రూ.491.81 కోట్ల రుణాలు అందజేయాల్సి ఉంది. ఇప్పటివరకు రూ. 400.24 కోట్లు అందజేశాం. మార్చి లోపు వంద శాతం పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం.

# నగరంలో ఫ్లెక్సీల వివాదం

నిజామాబాద్ : న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో నగరంలో ఇటీవల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కానీ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం పేరుతో నగరంలోని వివిధ వ్యాపార సంస్థల నుంచి పెద్ద ఎత్తున అక్రమ వసూళు చేసి సుమారు 80కిపైగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని పలు వురు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా ఫ్లెక్సీలు నగరంలోని మున్సిపల్‌కార్యాలయం ఎదుట, ప్రధాన చౌరస్తాలు, రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ అలాగే ఉంచారు. దీంతో మున్సిపల్ సిబ్బంది తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ భవనాల ట్యాక్స్ వసూలు చేసే ఒక ఉద్యోగి, కొంత మంది సిబ్బంది ఉద్యోగుల సంఘం పేరుతో నగరంలో ఇటీవల ఫ్లెక్సీలు పెట్టారు. ఒక ఫ్లెక్సీ రూ. 1200 నుంచి రూ. 1500వరకు ఉంటుంది. ఈ లెక్కనా సుమారు రూ. 1లక్షపైనే ఖర్చు అయింది. అయితే ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో టిఫిన్ సెంటర్లు, హోటల్స్, షాపింగ్ మాల్స్‌లతో శుభాకాంక్షలు తెలిపినట్లు ఏర్పాటు చేయించడం విడ్డూరంగా మారింది.ి జేబులు కూడా నింపుకున్నారని చర్చించుకుంటున్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి కూడా నగరంలో ఇన్ని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు దాఖలాలు లేవు. ఉద్యోగ సంఘాలు ఫ్లెక్సీలు పెట్టడం తప్పు కాదు. కానీ నగరంలో ఎక్కడ పెడితే అక్కడ పెట్టారు. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్ ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఉన్నతాధికారులు చూస్తూ కూడా స్పందించకపోవడం గమనార్హం. ఈ ఫ్లెక్సీల ఏర్పాటుపై విచారణ జరిపి వివిధ వ్యాపార సంస్థల నుంచి వసూలు చేసిన సొమ్మును రికవరీ చేసి మున్సిపల్ కార్పొరేషన్ ఖాతాలో జమ చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బీఎల్ఎఫ్), ప్రజా సంఘాలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పంట వైవిధ్యం.. ఆదాయం అధికం!



ఖమ్మం :అంతర సేద్యం లేదా పంటమార్పిడి ద్వారా ఒక రైతు తన పొలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించటమే పంట వైవిధ్యం. ఈ విధానం ద్వారా అధికాదాయం సముపార్జించవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యంలో నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలవగా ఆ తరువాత ఖమ్మం జిల్లా కొనసాగుతోంది. ఆయిల్‌పామ్ సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండటం విశేషం. గతంలో రైతులు తమ పొలాల్లో వివిధ పంటలు, రకరకాల వంగడాలు సాగు చేసేవారు. కాలక్రమేణా ఒకే రకమైన పంటలను పండించటం మొదలుపెట్టారు. నేల ఆరోగ్యంలో పంటల వైవిధ్యం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల భూసారం మెరుగుపడుతుంది. చీడపీడల ఉద్ధృతి తగ్గుతుంది. రసాయన ఎరువులు, కలుపు నివారణ మందులు, క్రిమిసంహారక మందులపై ఎక్కువగా ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఏటా ఒకే పంటను సాగు చేయటం వల్ల చాలా నష్టాలు చేకూరతాయి. ముఖ్యంగా నేల ఆరోగ్యం, పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుంది. భూమిలో ఉండే పోషకాల్లో సమతుల్యత దెబ్బతింటుంది. ఒకే పంటను పొలంలో ప్రతి సంవత్సరం సాగు చేయటం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి. సిఫారసు చేయని, సాగుకు అనువుగాని భూముల్లో ఆయా పంటలను పండించటం వల్ల రకరకాల సమస్యలు తలెత్తుతాయి. పెట్టుబడులు కూడా పూడని పరిస్థితులను రైతులు ఎదుర్కొంటారు. కాబట్టి కర్షకులు తమ పొలాల్లో రెండు, మూడు పంటలు వేసుకోవటం, మార్చుకోవటం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు.

# తొలగిస్తారా.. కొనసాగిస్తారా!

## రేషన్ సరకులు తీసుకోని వారి జాబితా గుర్తింపు

### కొత్త కార్డుల మంజూరుపై అర్హుల్లో ఆశలు



పెద్దపల్లి :దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించారు. కార్డు ఉండీ కొన్నేళ్లుగా సరకులు తీసుకోని వారిపై దృష్టి సారించారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో జిల్లాల వారీగా ఇప్పటివరకు సరకులు పొందని వారి రేషన్ కార్డుదారులను గుర్తించారు. ఆహారభద్రత కార్డులను ఇబ్బడిముబ్బడిగా ధనవంతులకు కూడా పంపిణీ చేయడంతో సరకులు తీసుకెళ్లడం లేదని నిర్ధారణకు వచ్చారు. వీరిని తొలగించడమా? లేక కొనసాగించడమా? అనే విషయమై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో బోగస్ కార్డుల తొలగింపుతో పాటు కొత్త కార్డులు మంజూరు కానున్నాయి. నిత్యావసర సరకుల పంపిణీలో అక్రమాల నివారణకు బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నారు. సొంత స్థలంలో కార్డు కలిగి ఉండి, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎక్కడ నుంచి అయినా సరకులు తీసుకునేందుకు ప్రభుత్వం 'పోర్టబిలిటీ' విధానం అమలు చేస్తోంది. దీనికి వినియోగదారుల నుంచి ఆదరణ పెరుగుతోంది. ఉద్యోగ, ఉపాధిరీత్యా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉమ్మడి జిల్లా పరిధిలో కరీంనగర్‌లో అధికంగా ఉండటంతో పోర్టబిలిటీ వినియోగంలో మొదటి స్థానంలో ఉంది. జగిత్యాలలో తక్కువ మంది ఈ సౌకర్యం వినియోగించుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో 2,37,984 కిలోలు, కరీంనగర్‌లో 6,28,850 కిలోలు, జగిత్యాలలో 63,675 కిలోలు, రాజన్న సిరిసిల్లలో 2,33,129 కిలోలను ప్రతి నెలా పోర్టబిలిటీ విధానంలో బియ్యం తీసుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు మూడేళ్లుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం అర్హులు నిరీక్షిస్తున్నారు. అప్పటి నుంచి మార్పులు, చేర్పులకు కూడా అవకాశం లేకుండా పోయింది. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పంపిణీ చేయడం లేదు. ఆహారభద్రత కార్డులు లేకపోవడంతో నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఆరోగ్యశ్రీ సేవలు అందక ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎట్టకేలకు కొత్త కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 9,49,181 ఆహారభద్రత కార్డుల పరిధిలో దాదాపు 25 లక్షల మంది సభ్యులున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్య సేవలకు పొందేందుకు కొందరు ధనవంతులు, అనర్హులు కూడా రేషన్ కార్డులు పొందారు. గతంలో నిర్వహించిన అంతర్గత తనిఖీల్లో బోగస్ కార్డులు గుర్తించినప్పటికీ తొలగింపుపై సందిగ్ధం నెలకొంది.

# అస్తవ్యస్తంగా తాగునీటి సరఫరా

## - పైపులు పగిలి పారుతున్న నీరు



పెద్దపల్లి: తాగునీటి వ్యవస్థను మెరుగుపరిచి, ఇంటింటికీ శుద్ధ జలాలు అందించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. నాసిరకంగా చేసిన పనులతో ఎక్కడికక్కడ పైపులు పగిలి నీరంతా వృథాగా పారుతోంది. జిల్లాకేంద్రంలో పైపుల లీకేజీ తీవ్రంగా ఉంది. భగీరథ పైపులైన్లు దెబ్బతిని తాగునీటిని ఇతర అవసరాలకు వాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ఏటా తాగునీటి అవసరాలు తీర్చడానికి రూ.లక్షలు వెచ్చిస్తున్నా నిర్వహణపరమైన లోపాలతో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పెద్దపల్లి పురపాలికలో విలీనమైన గ్రామాల పరిస్థితి గతంతో పోలిస్తే మరింత దిగజారింది. పెద్దపల్లి పట్టణంలో ఏ వీధిలో చూసినా పైపుల లీకేజీలే కనిపిస్తున్నాయి. ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట కొత్తగా సమస్య వెలుగుచూస్తోంది. నిత్యం రెండు చోట్ల మరమ్మతులు నిర్వహిస్తుండగా ప్రతి నెలా 50 వరకు అతుకులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కో లీకేజీ మరమ్మతు కోసం రూ.1000 నుంచి రూ.2 వేల వరకు వెచ్చిస్తున్నారు. ఇలా కేవలం మరమ్మతుల కోసమే నెలకు రూ.లక్ష వరకు వ్యయమవుతోంది. పట్టణంలోని ప్రతి వీధిలోనూ ఇలాంటి లీకేజీల బెడద తీవ్రమైంది. ఫలితంగా నల్లాల ద్వారా మురుగు రావడం పరిపాటిగా మారింది. అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యం లీకేజీలకు కారణమవుతోంది. రాజీవ్ రహదారి విస్తరణ సమయంలో పైపులైన్‌ను రోడ్డు పక్కన వేయాల్సి ఉండగా అవేవీ పట్టించుకోలేదు. పాత పైప్‌లైన్ రోడ్డు దిగువకు వెళ్లడంతో భారీ వాహనాలు వచ్చిన పుడు రహదారి మధ్యలో లీకేజీలు ఏర్పడుతున్నాయి. అయ్యప్ప ఆలయం నుంచి అమర్‌నగర్ వరకు రహదారి విస్తరించిన సమయంలోనూ పైప్‌లైన్‌లను రోడ్డు వెలుపలికి మార్చకపోవడంతో వాహనాల తాకిడికి పైపులు పగిలి లీకేజీలు ఏర్పడ్డాయి. వీటి మరమ్మతుకు కూడా మున్సిపల్ అధికారులు ప్రయత్నించడం లేదు. ఇక వేంకటేశ్వరాలయం నుంచి ఆస్పత్రికి వెళ్లే దారిలో భారీ వాహనాలను నిలిపి ఉంచడంతో ఈ ప్రాంతంలోని పైపులు సైతం ధ్వంసమవుతున్నాయి. ఇవే కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పైపులకు ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం విస్తరణ పనులు జరుగుతున్న కమాన్‌రోడ్డులో పైప్‌లైన్లకు చేపడుతున్న మరమ్మతులు శాశ్వత పద్ధతిలో ఉండాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో మిషన్ భగీరథ లైన్లను పూర్తి స్థాయిలో మున్సిపాలిటీకి అప్పగించలేదు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికారులు తలమునకలు



నల్లగొండ :ఏప్రిల్ నెలల జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించిన ఓటర్ల జాబితాను కాకుండా కొత్త ఓటరు జాబితాతో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. అందులో భాగంగానే కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం కల్పించింది. మూడు రోజుల క్రితమే ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో జిల్లాలో మొత్తం 14,64,080 మంది ఓటర్లు ఉండగా ముసాయిదా జాబితాలో 14,67,573 మంది ఓటర్లున్నారు. అంటే అసెంబ్లీ ఎన్నికల తర్వాత నుంచి ఇప్పటి వరకు 3,493 మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు. ఈ నెల 22 వరకు కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం ఉండడంతో ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. 1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఈనెల 22వ తేదీ వరకు ఓటరు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

ప్రస్తుతం బీఎల్ఓలు ఓటర్ల జాబితాను తీసుకుని ఇల్లిల్లూ తిరిగి ఓటు ఉందా లేదా తెలుసుకుని ఓటు లేకపోతే దరఖాస్తు చేసుకోమని అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఫిబ్రవరి 2వ తేదీ లోగా పరిష్కరించనున్నారు. మార్పులు, చేర్పుల అనంతరం ఓటరు తుది జాబితాను ఫిబ్రవరి 8న ప్రకటించనున్నారు. ఈ జాబితాతోనే ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించనున్నారు.

# ఆన్‌లైన్ లావాదేవీలతో అవస్థలు

గుంటూరు: పంచాయతీల్లో పారదర్శకతను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్, యూపీఐ విధానంలో పేమెంట్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు చేయాలని నిర్ణయించింది. అయితే క్షేత్ర స్థాయిలో బ్యాంకుల నుంచి క్యూఆర్, యూపీఐ గుర్తింపు సంఖ్యలు రాకపోవడంతో అక్టోబర్ నెలలో నెమ్మదిగా సేవలు మొదలయ్యాయి. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు యూపీఐ విధానంలో ప్రజల నుంచి పేమెంట్ చేస్తుంటే పంచాయతీ/సచివాలయ కార్యదర్శులు ఆందోళనకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 236 గ్రామాన్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో జిల్లాలో అన్ని గ్రామాల్లోనూ యూనియన్ బ్యాంకులో పంచాయతీ తరపున ప్రభుత్వ ఖాతాను తెరచారు. యూపీఐ పేమెంట్స్‌కు అనుకూలంగా ఉండేలా ఈపోస్ యంత్రం, క్యూఆర్ కోడ్‌లు ఆలస్యంగా అయినా పంచాయతీలకు చేరాయి. తీరా యూపీఐ పేమెంట్స్ మొదలుపెట్టిన తర్వాత ఖాతాలో జమైన నగదులో కొంత సొమ్ము ఖాతాలో నుంచి కట్ అవుతుంది. కనిష్ఠంగా రూ.50 నుంచి గరిష్ఠంగా ఇప్పటి వరకు రూ.350 వరకు కట్ అయిన సందర్భాలున్నాయి. రూ.5 వేలకు పైబడి పేమెంట్స్ చేసిన చోట్ల ఒక్కోసారి రూ.300 వరకు కట్ అవుతున్నాయని, మరికొన్ని చోట్ల రూ.40, రూ.50 తగ్గిపోతున్నాయి. దీంతో యూపీఐ ద్వారా పన్నులు కట్టించుకోవాలంటే పంచాయతీ అధికారులు, ఉద్యోగులు జంకుతున్నారు. దీనికితోడు ప్రజలు చెల్లించిన




డబ్బులను ఖజానా శాఖ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. కొన్నిచోట్ల పంచాయతీ కార్యదర్శి బ్యాంకుకు వెళ్లి పంచాయతీ ఖాతాలోని నగదును ఖజానా శాఖ ఖాతాకు జమ చేయాలని విత్‌డ్రా చేద్దామన్నా.. అందుకు ఖాతాలో నుంచి డబ్బులు తీసుకుందామన్నా డబ్బులు రావడం లేదని కొందరు కార్యదర్శులు వాపోతున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు క్యూఆర్ కోడ్స్ అందాయి. ఇప్పుడిప్పుడే పంచాయతీ కార్యదర్శులు కొన్ని సాంకేతిక సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారు. వాటిని క్రమంగా పరిష్కరిస్తున్నాం. మొదట్లో క్యూఆర్ కోడ్స్ వినియోగించుకున్నందుకు కొన్నిచోట్ల కమిషన్ కింద నగదును ఖాతా నుంచి కట్ చేశారు. తర్వాత వాటిని బ్యాంకర్లతో మాట్లాడి వెనక్కి తెప్పించుకున్నాం. సాంకేతిక సమస్యలను ఒక్కొక్క దానిని పరిష్కరిస్తున్నాం. మున్ముందు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ పేమెంట్స్ జరిగేలా చర్యలు తీసుకుంటాం.

# ఆదిమ గిరిజనులకు వరం 'పీఎం జన్‌మన్'

కుమ్రం భీం ఆసిఫాబాద్ : కేంద్ర ప్రభుత్వం కొలాం, తోటి, మన్నేవార్‌ల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు జన్‌మన్ పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా ఆయా తెగలకు చెందిన గ్రామాల్లో పక్కా గృహాలు నిర్మించడం, ఇంటింటికీ తాగు నీరు, కరెంట్ సౌకర్యం కల్పించడం, రోడ్లు వేయడం, ప్రతి గ్రామాన్ని నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయడం, సంచార వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం, మినీ అంగన్‌వాడీలు, వికాస కేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్రాథమిక విద్యనందించడం, వృత్తి పరమైన పనులు అందుబాటులోకి రావడం వంటివి చేస్తారు. ఇక కరెంటు సౌకర్యం కల్పించేందుకు వీలుకాని గ్రామాల్లో సోలార్ సిస్టంను అందుబాటులోకి తీసుకువస్తారు. 0.3 కేవీ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేస్తారు. మల్టీపర్పస్ కేంద్రాలను నిర్మిస్తారు. పీటీజీ (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్) ఆదిమ గిరిజన తెగలకు చెందిన గ్రామాల్లో అధికారులు సర్వేలు చేపడుతున్నారు. జిల్లాలో ఆసిఫాబాద్, జైనూర్, కెరమెరి, రెబ్బెన, సిర్పూర్-యు, తిర్యాణి, వాంకిడి, సిర్పూర్-టీ, కాగజ్‌నగర్ మండలాల్లో 149 ఆదివాసీ గిరిజన గ్రామాలున్నట్లు గుర్తించారు. ఆయా గ్రామాల్లో 16 వేలకు పైగా జనాభా ఉంది. ఇందులో 185 కొలాం, తోటి, మన్నేవార్ గ్రామాలున్నట్లు



తెలుస్తోంది. ఈ గ్రామాల్లో అధికారులు సర్వే చేస్తున్నారు. అందరూ ఆధార్ కార్డులు కలిగి ఉన్నారా.. గ్రామాల్లో కావాల్సినటువంటి సౌకర్యాలేమిటి.. ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి.. అనే విషయాలను క్షుణ్ణంగా పరి శీలిస్తూ నివేదికలు తయారు చేస్తున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రధాన మంత్రి జన్‌మన్ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, అడవిబిడ్డలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# చెరువుకు రక్షణ కరువు



ఎ గండేడ్: ఎకరాలకొద్ది నీరందించి అన్నదాతకు ఆసరగా నిలవాల్సిన చెరువు కబ్జా కోరల్లో చిక్కుకుంది. ఏళ్ల తరబడి సాగునీరందించిన చెరువు కొందరి అక్రమార్కుల స్వార్థపూరిత చర్యల కారణంగా ఆక్రమణకు గురవుతుంది. అయితే ఇది పట్టా భూమినా లేక చెరువు శిఖం అనేది సంబంధిత అధికారులకు అవగాహన లేకపోవడం గమనార్హం. గతంలో ఉన్న ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువుకు ఎసరు వచ్చింది. వివరాల్లోకి వెళితే గండేడ్ మండలంలోని సల్కర్‌పేట్‌లో పోతులావాని చెరువు గ్రామానికి ఆనుకుని ఉంది. దీనికింద 39 ఎకరాల ఆయకట్టు నిర్ధేశించారు. అయితే దీనికింద అనధికారికంగా 100 ఎకరాల వరకు సాగుబడి అవుతుంది. దీని కింద 45 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. 30 ఏళ్లుగా ఇదే తరహాలో సాగు కొనసా గుతుంది. గతేడాది నుంచి చెరువులో ఉన్న భూమిని అదే గ్రా మానికి చెందిన కొందరు రైతులు కబ్జా చేస్తున్నారు. చెరువు ఆనవాళ్లను చెరిపే పనిలో పడ్డారు. చెరువులోని భూమి కొద్దిగా కొద్దిగా కబ్జాకు గురవుతుంది. ఇప్పటికే దాదాపు 70 శాతం వరకు చెరువులో ఉన్న భూమి తమకు పట్టా ఉందని పలువురు చెబుతున్నారు. దీని కారణంగా తాము సాగు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇది ఎంత వరకు నిజమనేది పక్కాగా తెలియరావడం లేదు. కట్ట వరకు పట్టా భూములు ఎలా ఉంటాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అలా అయితే ఆయకట్టు ఎలా నిర్ధేశిస్తారని పలువురు వాపోతున్నారు. కొందరు రైతులు డోజర్లు, ట్రాక్టర్లు ఉపయోగించి కొత్తగా బందాలు వేస్తున్నారు. మరికొందరు బోర్ల నుంచి పైపులైన్లు వేస్తున్నారు. ఇంకొందరు ఏకంగా చెరువుకట్టను తవ్వి అవతలికి ఇవతలికి పైపులు వేశారంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే తెలుస్తుంది. ఇప్పటికే పలువురు ఏకంగా నాట్లు కూడా వేశారు. అసలు ఉన్న ఆయకట్టుకు నీరేలా అంటూ వాపోతున్నారు. దీంతో పాటు చెపల పెంపకానికి కూడా అవకాశం లేకుండా పోతున్నది. సల్కర్‌పేట్ పోతులవాని చెరువు కబ్జాకు గురైనట్లు ఇరిగేషన్ అధికారులు తమకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ప్రజాపాలన కార్యక్రమంలో ఉండడం వల్ల దాన్ని పరిశీలించలేదు. చెరువులో ఉన్నది పట్టానా శిఖమా అనేది తేలుస్తాం.

# రెండేళ్లుగా ఎక్కడిదక్కడే..

రంగారెడ్డి : హెచ్‌ఎండీఏ లే అవుట్‌లలో అభివృద్ధి నిలిచిపోయింది. ఏళ్లు గడిచినా రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించకపోవడంతో భూ యజమానులు లబోదిబోమంటున్నారు. రూ.లక్షలు చెల్లించి కొనుగోలు చేసిన ప్లాట్‌లలో ఇళ్లు కట్టుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హెచ్‌ఎండీఏ సొంత భూముల్లో పెద్ద ఎత్తున లే అవుట్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్లాట్‌ల అమ్మకాల కోసం హడావుడి చేశారు. ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా విక్రయాలు చేపట్టడడంతో చాలామంది ఎన్నారైలు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఎంతో నమ్మకంతో కొనుగోలు చేశారు. నిబంధనల మేరకు ప్లాట్‌లు కొనుగోలు చేసిన 18 నెలల్లోపు లే అవుట్‌లలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాల కల్పనకు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. భూముల అమ్మకాల ద్వారా వేలాది కోట్ల రూపాయలను ఆర్జించినా.. లే అవుట్‌ల అభివృద్ధికి అప్పటి ప్రభుత్వం ఎలాంటి నిధులు అందజేయకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. మరోవైపు అధికారుల నిర్లక్ష్యం కారణంగానూ పలుచోట్ల అభివృద్ధి పనులు స్తంభించాయి. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ పరిధిలోని తొర్రూర్‌లోని హెచ్‌ఎండీఏ లే అవుట్‌లో సుమారు వెయ్యి ప్లాట్‌లను విక్రయించారు. అలాగే బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ, బాచుపల్లి, మేడిపల్లి, షాబాద్, మోకిల, కోకాపేట, ఉప్పల్ భగాయత్ ఫేజ్-3, బుద్వేల్ తదితర ప్రాంతాల్లో లేఅవుట్లను ఏర్పాటు చేసిన ప్లాట్లను వేలం వేశారు. ఈ ప్లాట్‌ల కోసం కొనుగోలుదారులు పెద్ద ఎత్తున పోటీ పడ్డారు. రెండేళ్ల క్రితమే కొనుగోలు



చేసిన ప్లాట్‌లలో కూడా ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదు. సాధారణంగా ప్రైవేట్ వాటికంటే హెచ్‌ఎండీఏ లే అవుట్‌లనే జనం ఎక్కువగా నమ్ముతారు. ఎలాంటి వివాదాలు లేకపోవడం, పారదర్శకంగా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా అమ్మకాలు చేపట్టడంతో నమ్మకంగా కొనుగోలు చేస్తారు. మరోవైపు ప్రభుత్వ సంస్థ కావడంతో తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారనే భరోసా ఉంటుంది.

కానీ హెచ్‌ఎండీఏ అధికారులు కొనుగోలుదారుల నమ్మకాన్ని వమ్ము చేశారు. ప్లాట్లను వేలం వేసే సమయంలో ఇచ్చే నోటిఫికేషన్‌లు, ప్రీబిడ్ సమావేశాల్లో హెచ్‌ఎండీఏ లే అవుట్‌లను భూతల స్వర్గాలుగా చూపుతారు. కొనుగోలు చేసిన వెంటనే ఇల్లు కట్టుకోవచ్చని చెబుతారు. కానీ ప్రస్తుత పరిస్థితి మాత్రం పూర్తి విరుద్ధంగా ఉంది.

## సన్నరకం..బహు ప్రియం..

# గతేడాదికంటే పెరిగిన వడ్ల ధరలు

దండేపల్లి : జిల్లాలో ఈసారి సన్న వడ్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. సన్న రకాల్లో 101, చిట్టి పొట్టి రకాలను సాగు చేశారు. గతంలో వానకాలంలో 40 నుంచి 50 శాతం, యాసంగిలో 80 నుంచి 90 శాతం మేర దొడ్డు రకం వడ్లు సాగు చేసేవారు. వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేసేది. గతంలో సన్న రకం వడ్ల సాగు అంతంత మాత్రమే ఉండేది. వ్యాపారులు చెప్పిన ధరకే రైతులు అమ్ముకోవాల్సి వచ్చేది. కొన్ని సందర్భాల్లో పెట్టుబడి కూడా వచ్చేది కాదు. కానీ ఈసారి రైతన్నలకు సన్నాలు సిరులు కురిపిస్తున్నాయి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావంతో ఈసారి సన్నాల దిగుబడి తగ్గింది. దీంతో ఒక్కసారిగా ధర ఆకాశాన్నంటింది. స్థానిక వ్యాపారులే కాకుండా బడా మిల్లర్లు నేరుగా వచ్చి ధాన్యం కొనుగోలు చేయడంతో రైతుల పంట పండుతుంది. గత వానకాలం సీజన్‌లో సన్నాలకు ప్రారంభంలో క్వింటాలుకు రూ.2 వేల వరకు ఉండగా, చివరి వరకు రూ.2300 నుంచి రూ.2500 వరకు ధర పలికింది. కానీ ఈ సీజన్ ప్రారంభంలోనే క్వింటాలుకు రూ.2800 ఉండగా, ప్రస్తుతం రూ.3 వేలకు పైగా పలుకుతోంది. గతేడాదితో పోలిస్తే ఈసారి ధర పెంచి



కొనుగోలు చేస్తుండగా, అన్నదాతల్లో ఆనందం కనిపిస్తున్నది. సాధారణంగా వరికోత పూర్తి కాగానే వడ్లను కొన్ని రోజుల పాటు ఆరబెడుతారు. తేమశాతం తగ్గిన తర్వాత విక్రయిస్తారు. కానీ.. ఈసారి వడ్లు ఆరకముందే ప్రైవేటు వ్యాపారులు నేరుగా రైతుల వద్దకు వచ్చి తూకం వేస్తున్నారు. సన్న రకాలకు ఎన్నడూ లేని విధంగా ఈసారి మంచి ధర వచ్చింది. పంట కోయడమే ఆలస్యం వ్యాపారులు కల్లం వద్దకే వచ్చి కాంటా పెట్టిన్రు. పోయినసారి కంటే ఈసారి రూ. 1000 దాకా ఎక్కువ పెట్టి కొన్నరు. దిగుబడి కూడా బాగానే వచ్చింది

# యూరియా పంపిణీలో చేతివాటం




సిరిసిల్ల: ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియాను విక్రయించడంలో సంఘం ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించారు. బస్తాకు రూ.9 పెంచి విక్రయించడంతో రైతులు ఆందోళనకు దిగారు. దీంతో అప్పటికప్పుడే రూ.6 తగ్గించి అమ్మకాలు సాగించారు. ఎల్లారెడ్డిపేట సింగిల్‌విండో ఆధ్వర్యంలో బండలింగంపల్లిలో సోమవారం ఒక లారీలో 450 యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేయడానికి తీసుకెళ్లారు. సమీప బండలింగంపల్లిలో రూ.276 వసూలు చేయడంపై రైతులు ఆందోళనకు దిగారు. దీంతో వెంటనే రూ.270 విక్రయించారు. ఈ విషయంపై సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి వివరణ కోరగా.. నిరాధారమైన ఆరోపణ మాత్రమేనన్నారు. బండలింగంపల్లికి క్లస్టర్ పాయింట్ లేకపోవడంతో లారీలకు అదనపు రవాణా చార్జీల కోసం బస్తాకు రూ.3 చొప్పున మాత్రమే తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతకంటే ఎక్కువగా రైతుల నుంచి వసూలు చేస్తే సదరు ఉద్యోగిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సమ్మక్క జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

కరీంనగర్:జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఫిబ్రవరి 21 నుంచి 24వరకు జరిగే జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలో 16 చోట్ల జాతర జరగనుందని, రేకుర్తి, కేశవపట్నం, హుజూరాబాద్‌లలో పెద్దఎత్తున ఉంటుందని పేర్కొన్నారు. పనులపై ప్రణాళికలను రూపొందించుకొని, త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. మంచినీరు, టాయిలెట్, శానిటేషన్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, కరీంనగర్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం కొండపల్కలలో మంగళవారం జరగనున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం సాయంత్రం 3 గంటలకు కొండపల్కలలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, గృహ మంత్రిత్వ శాఖ కార్యాలయ డైరెక్టర్ వికసిత్ భారత్ కార్యక్రమ అధికారి దీక్షిత్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే శివరాజ్ సింగ్ చౌహాన్‌లు పాల్గొనున్నారని తెలిపారు. హాజరయ్యే ప్రజలకు ఇబ్బ oదులు తలెత్తకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పిల్లలపై జరుగుతున్న హింసలను తగ్గిస్తూ, సురక్షిత బాల్యాన్ని అందించడానికి కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన స్నేహిత ఫస్ట్ వన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలపై జరుగుతున్న హింసను తగ్గించి, సేఫ్‌టచ్, అన్‌సేఫ్ టచ్, సురక్షితమైన ఇంటర్ నెట్ వినియోగం, సెల్ఫ్ ప్రొటెక్షన్ అంశాలను వివరించాలని అన్నారు. సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీడబ్ల్యూవో సరస్వతి, డీఈవో జనార్దన్ రావు, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీఎంహెచ్‌వో లలితాదేవి, డీఆర్డీవో శ్రీలత పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో ఈ సేవలుండాల్సిందే..! లేదంటే..



కరీంనగర్: 'కరీంనగర్‌కు చెందిన శ్రీధర్ కమాన్‌కు సమీపంలోని ఓ పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకునేందుకు వెళ్లాడు. పెట్రోల్ పోసుకుని, బైక్ టైర్‌లో గాలి నింపాలని అక్కడి సిబ్బందిని కోరగా.. ఇక్కడ అలాంటివేమీ ఉండవని, గాలి పంపు పనిచేయడం లేదని సమాధానం ఇచ్చారు. చాలాబంకుల్లో గాలి నింపేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నగరంలో ఉన్నాయి. గాలే కాదు.. చాలా బంకుల్లో మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలు కానరావడం లేదు.' పెట్రోల్ బంకుల్లో ఉచిత సేవలకు అనుచితంగా వ్యవహరిస్తున్నారా అయితే ఇది మీ కోసమే. బంకుల్లో టైర్లలో గాలి, తాగునీరు, మూత్రశాలలు, ఫోన్ సౌకర్యం తదితర సేవలు ఉచితం. వీటిపై అవగాహన లేకపోవడంతో డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే అదనపు వ్యయం భారంగా మారుతోంది. చిల్లరే కదా అనుకుంటే నెలకు రూ.కోట్లలోనే సామాన్యుల జేబుకు చిల్లు పడుతోంది. డీజిల్ అయినా పెట్రోలైనా లీటరుపై మనం పెట్రోలు బంక్‌కు 4 నుంచి 6 పైసలు కేవలం మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ కోసం చెల్లిస్తున్నాం. ప్రతీ బంకులో టాయిలెట్, మంచినీరు, ఎయిర్ ఫ్రీగా అందించాలి. ఇలా అందిస్తేనే పెట్రోల్ బంకు నిర్వహణకు అనుమతి దొరుకుతుంది. చాలామంది ప్రయాణంలో ఉన్నవారు టాయిలెట్ అర్జంట్ అయినప్పుడు పబ్లిక్ టాయిలెట్స్ కోసమో.. నిర్మానుష్య ప్రదేశాల కోసమో వెతుకుతారు. కానీ పెట్రోల్ బంకుకు సగటున ఒక బంకులో రోజుకు 10 వేల లీటర్ల చమురు అమ్మితే.. టాయిలెట్ మెయింటనెన్స్ కాస్ట్ కింద ఆ బంకుకు వచ్చే ఆదాయం రోజుకు రూ.600 అంటే నెలకు రూ.18వేలు. జిల్లాలో ఉన్న అన్ని బంకుల్లో కలిపి వాహనదారులు రోజువారీగా చెల్లిస్తున్న మొత్తం రూ.14లక్షలకు పైనే. ఈ డబ్బుతో టాయిలెట్, మంచినీరు అందించాల్సిన బాధ్యత ఆయా బంక్‌లదే. పెట్రోల్ పంపుల వద్ద స్వచ్ఛమైన తాగునీటి వసతి ఉండాలి. ఇందుకోసం ఆర్వోయంత్రం, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాలి. ఏ బంకుల్లోనైనా తాగునీటి వసతి లేకపోతే చమురు మార్కెటింగ్ సంస్థకు ఫిర్యాదు చేయొచ్చు. స్వచ్ఛభారత్‌లో భాగంగా అన్ని పెట్రోలు, డీజిల్ బంకుల్లో వాహనదారులు, ప్రజల సౌకర్యార్థం శుభ్రతతో కూడిన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అత్యవసర పరిస్థితుల్లో చరవాణి వినియోగించుకునే సదుపాయం పంపుల్లో ఉండాల్సిందే. మీరు వెళ్లే మార్గంలో ఏదైనా సమస్యలో చిక్కుకుంటే మీ వద్ద మొబైల్ ఫోన్ అందుబాటులో లేకపోతే భయపడాల్సిన పనిలేదు. ఏదైనా పెట్రోలు పంపును సందర్శించడం ద్వారా మీరు ఏ నంబర్‌కు అయినా కాల్స్ చేసుకోవచ్చు. వాహన టైర్లలో గాలి నింపడానికి, గాలి శాతం తనిఖీ చేసుకోవడానికి యంత్రాన్ని అందుబాటులో ఉంచాలి. గాలి నింపేందుకు ఓ వ్యక్తిని అందుబాటులో ఉంచాలి. ఈ సౌకర్యం పూర్తిగా ఉచితంగా పొందొచ్చు. ఇటీవల గాలికి ప్రత్యామ్నాయంగా నైట్రోజన్ నింపుతున్నారు.

# ఇక సాఫీగా పాల పంపిణీ

ఖమ్మం: ప్రభుత్వ పాల పంపిణీకి ఏజన్సీని నియమిస్తూ రాష్ట్ర పాడి పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఖమ్మం పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ డీడీ కుమారస్వామి సోమవారం ఏజన్సీ ప్రతినిధికి బాధ్యతలు అప్పగించారు. గతంలో సూరజ్ ఏజన్సీ ద్వారా పాల పంపిణీ చేపట్టగా కాలపరిమితి 2023 జూన్‌తో ముగి సింది. అయినా జూలై, ఆగస్టు నెలల్లో అదే ఏజెన్సీతో పాల పంపిణీ చేయించగా ఆతర్వాత నిలిపేయడంతో ఇబ్బందులు తలెత్తాయి. వరంగల్‌కు చెందిన ఓ డిస్ట్రిబ్యూటర్‌కు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి ఇప్పటి వరకు కొనసాగించారు. ఇటీవల స్వాతి ఏజన్సీ పాల పంపిణీకి ముందుకు రావటంతో ఏడాది పాటు ఖమ్మం జిల్లాలో 3వేల లీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,500 లీటర్లతో పాటు పార్లర్లకు మరో రెండు వేల లీటర్ల పాల పంపిణీ బాధ్యతలు అప్పగించారు. ఇందులో నిత్యం కనీసం ఐదు వేల లీటర్ల పాలు పంపిణీ చేసేలా ఒప్పందం కుదిరింది. ఈమేరకు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లు, జైళ్లకు పాల పంపిణీ చేస్తూనే ప్రైవేట్‌గా కూడా విక్రయాలు చేయాల్సి ఉంటుంది. ఇటీవల స్వాతి ఏజన్సీ పాల పంపిణీకి ముందుకు రావటంతో ఏడాది పాటు ఖమ్మం జిల్లాలో 3వేల లీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,500 లీటర్లతో పాటు పార్లర్లకు మరో రెండు వేల లీటర్ల పాల పంపిణీ బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఖమ్మం పాడి పరిశ్రమ నిత్యం 15వేల లీటర్ల పాలను సేకరిస్తుండగా, ఏజన్సీకి అప్పగించే పాలు




పోగా మిగతావి హైదరాబాద్‌లోని మిల్క్ ప్రొడక్ట్ ఫ్యాక్టరీకి పంపిస్తామని డీడీ కుమారస్వామి తెలిపారు. అయితే, ఇదే స్వాతి ఏజన్సీ బాధ్యులు గతంలో పాడి పరిశ్రమ కార్యాలయం వద్ద పార్లర్ నిర్వహించగా గతేడాది ఆగస్టుతో కాలపరిమితి ముగిసింది. దీంతో స్థానికంగా విజయ పాల లభ్యత లేక ప్రజలు ప్రైవేట్ డెయిరీల వైపు మళ్లుతున్నారు. ఈమేరకు పార్లర్ నిర్వహణ బాధ్యతలను కూడా తమకు తిరిగి అప్పగించాలని ఏజన్సీ బాధ్యులు కోరినట్లు తెలిసింది.

# భారత పిచ్‌లపై ఆ షాట్ ఎంతో సేఫ్

ఉప్పల్ టెస్టులో ఇంగ్లండ్ స్టార్ ఓలీ పోప్ చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. ఓటమి అంచున ఉన్న జట్టుకు పోప్ ఒంటిచేత్తో కొండంత స్కోర్ అందించాడు.

తొలి టెస్టులో స్టోక్స్ సేనకు అద్భుత విజయాన్ని కట్టబెట్టిన ఈ స్టార్ బ్యాటర్ రెండో టెస్టుకు ముందు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత పిచ్‌లపై డిఫెన్స్ ఆడడం కంటే స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడడం చాలా సురక్షితమని అన్నాడు.

'బ్యాటర్లకు చాలా కష్టమైన బంతులు ఎదురవుతాయి. అందుకని ఎక్కువగా స్వీప్, రివర్స్ స్వీప్ ఆడితే బౌలర్లు ఒత్తిడిలో పడతారు. ఎందుకంటే మంచి బంతుల్ని ప్రతిసారి రివర్స్ స్వీప్ ద్వారా ఫోర్ కొట్టలేం కదా. పైగా మేము ఎదుర్కొనేది నాణ్యమైన స్పిన్నర్లను. అందుచేతనే నేను స్వీప్ షాట్లను అస్త్రంగా ప్రయోగించా' అని పోప్ వెల్లడించాడు.

భారత జట్టుతో ఉప్పల్ స్టేడియంలో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగుకే పెవిలియన్ చేరిన పోప్.. రెండో ఇన్నింగ్స్‌లో గోడలా నిలబడి సెంచరీ బాదాడు. జో రూట్, స్టోక్స్, బెయిర్‌స్టో వంటి టాప్ క్లాస్ ఆటగాళ్లు విఫలైమన చోట బజ్‌బాల్ ఆటతో భారత



బౌలర్లను ఉతికారేశాడు. బుమ్రా బెంబేలెత్తించినా పట్టుదలగా క్రీజులో నిలబడి స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించాడు.

పదే పదే రివర్స్ స్వీప్ షాట్లతో అశ్విన్, జడేజా లయను దెబ్బతీసిన పోప్.. 21 ఫోర్లతో 196 పరుగుల చేసి ఇంగ్లండ్‌కు భారీ స్కోర్ అందించాడు. అనంతరం 231 పరుగుల ఛేదనలో టీమిండియా 202కే కుప్పకూలింది. యువ స్పిన్నర్ టామ్ హర్లే 7 వికెట్లతో విజృంభించడంతో ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో బోణీ కొట్టింది. రెండో టెస్టు ఫిబ్రవరి 2న విశాఖపట్టణంలో జరుగనుంది.

# ఒలిపింక్స్ పతకంపై గురి.. శిక్షణ కోసం
## విదేశాలకు భారత అథ్లెట్లు

నిరుడు ఆసియా క్రీడల్లో పతకాలతో చరిత్ర సృష్టించిన భారత అథ్లెట్లు ప్యారిస్ ఒలింపిక్స్ లోనూ అదరగొట్టేందుకు సిద్ధమవుతున్నారు ఒలింపిక్స్ పోటీలకు ఆరు నెలలు మాత్రమే ఉండడంతో విదేశాల్లో శిక్షణ తీసుకునేందుకు సమాయత్తమవుతున్నారు. అందుకు భారత క్రీడా మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఆసియా క్రీడల్లో బంగారు పతకం గెలిచిన స్టీపుల్ ఛేజ్ రన్నర్లు అవినాష్ సబ్లే, పరుల్ చౌదరీలు అమెరికాలోని కొలరాడోలో ట్రైనింగ్ తీసుకోనున్నారు. రెజ్లర్లు అన్షు మాలిక్ జపాన్‌లో, సరితా మోర్ అమెరికాలోని ఒలిపింక్ ట్రైనింగ్ కేంద్రంలో తర్ఫీదు పొందనున్నారు. టేబుల్ టెన్నిస్ ఆటగాడు పయాస్ జైన్ జపాన్‌లోని ఒసాకాలో కోచ్ కీ జియాన్ పర్యవేక్షణలో రాటుదేలను న్నాడు. అంతేకాదు పారా అథ్లెట్లు శీతల్ దేవి, సరితా, రాకేశ్ కుమార్ లకు ఆర్థిక సాయం అందించేందుకు క్రీడా శాఖ అంగీకరిం చింది. కాంపౌండ్ విల్లు, బాణాలు, సైట్ స్కేల్స్.. తదితర సామగ్రిని టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం కింద మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. చైనా ఆతిథ్యమిచ్చిన 19వ ఆసియా గేమ్స్‌లో భారత అథ్లెట్లు



పోటాపోటీగా పతకాలు కొల్లగొట్టారు. షూటింగ్, ఆర్చరీ, స్టీపుల్ ఛేజ్‌తో పాటు జావెలిన్ త్రోలో పసిడి వెలుగులు విరజిమ్మారు. దాంతో,భారత బృందం గత రికార్డులను బద్ధలు కొడుతూ 107 మెడల్స్ సాధించింది. అనంతరం జరిగిన ఆసియా పారా గేమ్స్‌లోనూ మన అథ్లెట్లు 111 పతకాలతో రికార్డు నెలకొల్పారు. జూలై 26వ తేదీనప్యారిస్‌లో మొదలవ్వనున్న ఒలింపిక్స్ పోటీలు ఆగస్టు 11వ తేదీన ముగుస్తాయి.

# విండీస్ సంచలన పేసర్‌కు షాక్.. కీలక లీగ్ నుంచి ఔట్

విండీస్ సంచలన పేసర్, ఇటీవలే ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా ముగిసిన టెస్టులో సంచలన స్పెల్‌తో క్రికెట్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన షమర్ జోసెఫ్ ఆటను టీ20లలో చూడాలనుకున్న అభిమానులకు నిరాశ ఎదురైంది.

గబ్బా టెస్టులో ఏడు వికెట్లు తీసి విండీస్ విజయంలో కీలకపాత్ర పోషించిన జోసెఫ్..ఈ సిరీస్ ముగిసిన తర్వాత యూఏఈ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్ టీ20)లో దుబాయ్ క్యాపిటల్స్‌లో ఆడాల్సి ఉంది. కానీ కాలి బొటనవేలి గాయం కారణంగా ఈ లీగ్ నుంచి తప్పుకున్నాడు.

గబ్బా టెస్టులో కాలి గాయం వేధిస్తున్నా బౌలింగ్‌కు దిగి ఏడు వికెట్లు పడగొట్టిన జోసెఫ్.. ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత నేరుగా ఇంటికి పయనమయ్యాడు. అక్కడే అతడు చికిత్స తీసుకోనున్నాడు. త్వరలో పాకిస్తాన్ వేదికగా మొదలుకావాల్సి ఉన్న పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్) లో ఆడాల్సి ఉంది. పీఎస్‌ఎల్‌లో అతడు పెషావర్ జల్మీ తరఫున ఆడనున్నాడు. అయితే ఈ లీగ్ కంటే ముందే ఈ ఏడాది జనవరి 19న మొదలైన ఐఎల్ టీ20లో దుబాయ్ క్యాపిటల్స్‌కు ఆడాల్సి ఉంది. కానీ ఆసీస్‌తో సిరీస్ తర్వాత ఈ లీగ్‌లో జాయిన్ అయ్యేందుకు



అతడు భావించినా కాలిగాయంతో జోసెఫ్ ఈ లీగ్ నుంచి తప్పుకున్నాడు.

పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా పెషావర్ జల్మీ తరఫున గస్ అట్కిన్సన్ రిప్లేస్‌మెంట్‌గా జోసెఫ్ ఆడనున్నాడు. వచ్చే నెలలో పీఎస్‌ఎల్ మొదలుకావాల్సి ఉన్న నేపథ్యంలో ఆ టోర్నీ ఆరంభం నాటికి పూర్తిస్థాయిలో సిద్ధమై సత్తాచాటాలని జోషెఫ్ భావిస్తున్నాడు. ఈ లీగ్‌లో గనక జోసెఫ్ మెరిస్తే ఇక అంతర్జాతీయంగా టీ20 ఫ్రాంచైజీలు ఈ విండీస్ పేసర్ వెనకపడటం ఖాయం.

# సిరాజ్‌కు ఏడు ఓవర్లేనా?..
## అంత మాత్రానికి ఆడించడం దేనికి..?

స్వదేశంలో జరిగిన తొలి టెస్టులో రోహిత్ సేన చేజేతులా ఓడిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. కెప్టెన్ రోహిత్ బౌలర్లను సరిగ్గా ఉ పయోగించుకోలేదని మాజీలు అభిప్రాయపడుతున్నారు.

ఉప్పల్ టెస్టులో పేసర్ మహ్మద్ సిరాజ్ కు ఏడు ఓవర్లు మాత్రమే ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సొంత మైదానంలో హైదరాబాదీ పేసర్‌కు ఏడు ఓవర్లే ఇస్తారా? అని మాజీ క్రికెటర్ పార్థీవ్ పటేల్ టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించాడు.

'ఒక బౌలర్‌కు ఏడు ఓవర్లు మాత్రమే ఇచ్చినప్పుడు అతడిని ఆడించడంలో అర్థం లేదు. సిరాజ్‌ను ఉపయోగించుకోవడం తెలియనప్పుడు అతడిని ఎందుకు తీసుకున్నాడు. సిరాజ్ బదులు అదనపు బ్యాటర్‌ను తీసుకోవాల్సింది' అని పార్థీవ్ పటేల్ అన్నాడు. ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఆడిన పార్థీవ్ ప్రస్తుతం కామెంటేటర్‌గా కొనసాగుతున్నాడు.

ఆసియాకప్, వన్డే వరల్డ్ కప్‌లో నిలకడగా రాణించిన సిరాజ్.. దక్షిణాఫ్రికా పర్యటనలో సంచలన బౌలింగ్ ఆకట్టుకున్నాడు. కేప్‌టౌన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లతో సఫారీల నడ్డివిరిచాడు. దాంతో, టీమిండియా న్యూలాండ్స్‌లో చారిత్రాత్మక విజయం నమోదు చేసింది. అలాంటిది ఇంగ్లండ్‌తో ఉప్పల్ స్టేడియంలో జరిగిన తొలి టెస్టులో అతడికి 11 ఓవర్లు ఇచ్చారంతే. ఈ పేసర్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు,



రెండో ఇన్నింగ్స్‌ల్లో 7 ఓవర్లు మాత్రమే వేశాడు.

మొత్తం 11 ఓవర్లలో సిరాజ్ వికెట్ తీయకుండా 50 పరుగులు ఇచ్చాడు. పిచ్ స్పిన్‌కు అనుకూలించడంతో రెండో ఇన్నింగ్స్‌లో అశ్వన్, జడేజా, అక్షర్ పటేల్‌లకే రోహిత్ శర్మ ఎక్కువసార్లు బంతి అందించాడు. అయినప్పటికీ ఓలీ పోప్ వీరోచిత సెంచరీతో ఇంగ్లండ్ 420 రన్స్ కొట్టింది. అనంతరం 231 పరుగుల ఛేదనలో టీమిండియాను అరంగేట్రం స్పిన్నర్ టామ్ హర్లే దెబ్బకొట్టాడు. ఈ యువ కెరటం టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్‌ను కూల్చడంతో 28 పరుగుల తేడాతో అనూహ్యంగా ఓటమి పాలైంది. సిరీస్‌లో కీలకమైన రెండో టెస్టు ఫిబ్రవరి 2న వైజాగ్‌లో జరుగనుంది.

# శ్రీలంకతో ఏకైక టెస్టుకు రషీద్ దూరం

శ్రీలంకతో ఏకైక టెస్టు కోసం అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డుస్క్వాడ్‌ను ప్రకటించింది. వరల్డ్ కప్‌లో కెప్టెన్‌గా నిరూపించుకున్న హష్మతుల్లా షాహిదీ సారథ్యంలో 16 మంది సభ్యులతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఇంకా కోలుకోకపోవడంతో అతడి స్థానం లెగ్ స్పిన్నర్ ఖైస్ అహ్మద్ చోటు దక్కించుకున్నాడు.

ఈ టెస్టు కోసం ఏకంగా నలుగురు కొత్త కుర్రాళ్లను అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు ఎంపిక చేసింది. నూర్ అలీ జద్రాన్, జియా ఉర్ రెహ్మాన్, మహమ్మద్ ఇషాక్, నవీద్ జద్రాన్‌లు సిరీస్‌తో టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నారు. ఇరుజట్ల మధ్య కొలంబోలో ఫిబ్రవరి 2న ఏకైక టెస్టు మ్యాచ్ జరుగనుంది. అనంతరం మూడు మ్యాచ్‌ల వన్డే, టీ20 సిరీస్‌లో లంక, అఫ్గనిస్థాన్ తలపడనున్నాయి.

అఫ్గనిస్థాన్ టెస్టు స్క్వాడ్ : హష్మతుల్లా షాహిదీ(కెప్టెన్), ఇబ్రహీం జర్డాన్, అబ్దుల్ మాలిక్, నూర్ అలీ జద్రాన్, రహ్మత్ షా(వైస్ కెప్టెన్), బషీర్ షా, నసీర్ జమాల్, ఇక్రమ్ అలిఖిల్, మహ్మద్ ఇషాక్, ఖాసీ అహ్మద్, జియా ఉర్ రెహ్మాన్, జహీర్ ఖాన్, యమిన్ అహ్మద్‌జాయ్,




నిజత్ మసూద్, మహ్మద్ సలీం, నవీద్ జద్రాన్.

అఫ్గనిస్థాన్ జట్టు నిరుడు జనవరిలో చివరి టెస్టు మ్యాచ్ ఆడింది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 546 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైది. ఆ తర్వాత జరిగిన ఆసియా కప్, వన్డే వరల్డ్ కప్‌లో అఫ్గన్ జట్టు అద్భుతంగా ఆడింది. ప్రపంచ కప్‌లో ఏకంగా మాజీ చాంపియన్లు శ్రీలంక, పాకిస్థాన్, ఇంగ్లండ్‌కు షాకిచ్చింది.

# మెగాస్టార్‌కు ప్రత్యేక బహుమతి..
## జెర్సీ అందించిన టీమిండియా వికెట్ కీపర్

దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న మెగాస్టార్ చిరంజీవికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని రంగాల ప్రముఖులు టాలీవుడ్ స్టార్ హీరోకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా చిరంజీవి టీమిండియా క్రికెటర్ నుంచి ప్రత్యేక బహుమతి అందుకున్నాడు. వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ చిరూను కలిసి తన టెస్టు జెర్సీని గిఫ్ట్‌గా ఇచ్చాడు. ఆ ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

రంజీల్లో నిలకడగా రాణించిన భరత్.. నిరుడు టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాపై నాగ్‌పూర్ టెస్టుతో టీమిండియా జెర్సీ వేసుకున్నాడు. తొలి టెస్టు సిరీస్‌లోనే ఈ తెలుగు కుర్రాడు అంచనాలకు మించి రాణించాడు. ఈమధ్యే ఇంగ్లండ్ లయన్స్‌పై సెంచరీ కొట్టాక శ్రీరాముడిలా విల్లు ఎక్కుపెట్టి వైరల్ అయ్యాడు.

స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఉప్పల్ స్టేడియంలో జరిగిన తొలి టెస్టులో భరత్ నాలుగు క్యాచ్‌లు పట్టాడు. బ్యాటుతోనూ రాణించి 69 రన్స్ కొట్టాడు. అయితే.. టాపార్డర్, మిడిలార్డర్ కుప్పకూలడంతో టీమిండియా 28 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఇరుజట్ల మధ్య ఫిబ్రవరి 2న వైజాగ్‌లో రెండో టెస్టు జరుగనుంది.




మరోవైపు ఏ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చిన చిరంజీవి అనతికాలంలోనే అగ్రహీరోగా పేరు తెచ్చుకున్నాడు. తెలుగు తెరపై అభిమానులను అలరించాడు. 2009లో ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన చిరూ ఓటర్లను పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు.

అనంతరం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశాడు. కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఈ స్టార్ హీరో 2017లో ఖైదీ నంబర్ 150తో మళ్లీ వెండి తెరపై మెరిశాడు. ఆ తర్వాత వాల్తేరు వీరయ్యతో బంపర్ హిట్ ఖతాలో వేసుకున్న మెగాస్టార్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు.

# ఒలింపిక్స్ ముందు భారత్‌కు షాక్..
## వీడ్కోలు పలికిన స్టార్ ప్లేయర్

ప్యారిస్ ఒలింపిక్స్ ముందు భారత హాకీ క్రీడాకారిణి దీప్ గ్రేస్ ఎక్కా సంచనల నిర్ణయంతో అందర్నీ షాక్‌కు గురి చేసింది.

పెనాల్టీ కార్నర్ ఎక్స్‌పర్ట్‌గా పేరొందిన ఆమె పదేండ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. దేశం తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆమె శనివారం సోషల్‌మీడియా పోస్ట్ ద్వారా రిటైర్మెంట్ ప్రకటించింది. ఎఫ్ఐహెచ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్ జట్టులో చోటు దక్కకపోవడంతోనే ఎక్కా ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. '2011 నుంచి 2023 కాలం నా జీవితంలో చాలా గొప్పది. భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిందనుకు గర్వంగా భావిస్తున్నా. ఇన్ని రోజులు నాకు సహకరించిన కోచ్, మెంటార్, సహాయక సిబ్బంది, జట్టు సభ్యులకు ధన్యవాదాలు. నా కలల్ని నిజం చేసుకోవడంలో మీ అందరు నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారు' అని ఎక్కా తన పోస్ట్‌లో తెలిపింది. హాకీ కర్మాగారమైన ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలోని లల్కిడిహి గ్రామంలో పుట్టింది. అందురు అమ్మాయిల్లా చదువు, ఇల్లుకే పరిమితం కాకుండా ఆటలపై ఆసక్తి పెంచుకుంది. అయితే.. హాకీని ఎంచుకున్న తొలినాళ్లలో



అందరూ ఆమెను చూసి ఆడపిల్ల ఏంటీ? హాకీ ఆడడం ఏంటీ? అని విమర్శించేవాళ్లు. కానీ, వాళ్ల మాటలకు తన ఆటతోనే ఎక్కా బదులిచ్చింది. జూనియర్ స్థాయిలో అద్భుతంగా రాణించి 2011లో సీనియర్ జట్టుకు ఎంపికైంది. ఎక్కా తన కెరీర్‌లో అత్యధికంగా 264 మ్యాచ్‌లు ఆడింది. అయితే 24 గోల్స్ మాత్రమే కొట్టింది. టోక్యో ఒలిపింక్స్‌లో సెమీ ఫైనల్ ఆడిన భారత జట్టులో ఎక్కా సభ్యురాలు.

# గిల్‌పై వేటు.. పాటిదార్, సర్ఫరాజ్ ఎంట్రీ!

హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఓడిన భారత్.. రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిని ఎదుర్కొన్న రోహిత్ సేన.. వైజాగ్ టెస్టులో మార్పులతో బరిలోకి దిగనుంది. ఉప్పల్ టెస్టులో మిడిలార్డర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ గాయపడిన నేపథ్యంలో అతని స్థానంలో జట్టులోకి వచ్చిన యువ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ రెండో టెస్ట్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగే అవకాశం ఉ ంది. టీమిండియాలో సర్ఫరాజ్ ఎంట్రీ దాదాపుగా ఖరారైపోయినట్లు తెలుస్తోంది.



ఇటీవలి కాలంలో శుభ్‌మన్ గిల్ టెస్టులలో వరుసగా విఫలవుతున్నాడు. దాంతో గిల్ ఆడుతున్న వన్‌డౌన్‌లో దేశవాళీ సంచలనం రజత్ పాటిదార్‌ను బరిలోకి దించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోందట. రెండో టెస్ట్‌లో ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా బరిలోకి దిగనున్నాడని సమాచారం. కండరాల సమస్యతో బాధపడుతున్న రవీంద్ర జడేజా స్థానంలో సుందర్ ఆడనునట్లు తెలుస్తుంది. విశాఖ టెస్ట్‌లో భారత్ మూడు మార్పులతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం.

సర్ఫరాజ్ ఖాన్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో మంచి ట్రాక్ రికార్డు ఉంది. 66 ఇన్నింగ్స్‌ల్లో 69.85 సగటుతో 14 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలతో 3912 పరుగులు చేశాడు. ఇందులో ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉంది. మరోవైపు రజత్ పాటిదార్ 55 మ్యాచ్‌ల్లో 45.97 సగటుతో 4000 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ మ్యాచ్ విశాఖ వేదికగా ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభంకానుంది.

భారత్ తుది జట్టు (అంచనా):

రోహిత్ (కెప్టెన్), జైస్వాల్, పాటిదార్, సర్ఫరాజ్, అయ్యర్, కేఎస్ భరత్ (కీపర్), అక్షర్, సుందర్, అశ్విన్, బుమ్రా, సిరాజ్.

# క్రికెటర్ల కిట్స్‌లో మందు బాటిళ్లు.. క్రమశిక్షణ చర్యలకు సిద్ధమైన బోర్డు

సౌరాష్ట్రకు చెందిన అండర్ -23 జట్టు క్రికెటర్లు చిక్కుల్లో పడ్డారు. కల్నల్ సీకే నాయుడు ట్రోఫీలో ఆడుతున్న జట్టు సభ్యులకు చెందిన కిట్స్‌లో మందు బాటిళ్లతో దొరికారు. వారం క్రితం ఛండీగఢ్ ఎయిర్‌పోర్టులో ఐదుగురు ఆటగాళ్ల కిట్స్‌ను స్కాన్ చేయగా వైన్, విస్కీలతో పాటు బీర్ టిన్స్ లభించాయి. దాంతో, ఆగ్రహించిన ఎస్‌సీఏ అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. అసలేం జరిగిందంటే..? సౌరాష్ట్ర జట్టు జనవరి 24న ఆతిథ్య ఛండీగఢ్‌ను చిత్తుగా ఓడించింది. అనంతరం సౌరాష్ట్ర ఆటగాళ్ల కిట్స్‌ను రాజ్‌కోట్ చేర్చే బాధ్యతను ఎయిర్‌లైన్స్‌కు అప్పగించారు. ఆ మరుసటి రోజు జట్టు సభ్యులు రాజ్‌కోట్‌కు వెళ్లారు.

సౌరాష్ట్ర అండర్ -23 జట్టు క్రికెటర్లు 'ఛండీగఢ్ ఎయిర్‌పోర్టులో అసలు ఏం జరిగింది? అనేదానిపై మాకు అధికారిక సమాచారం లేదు. అయితే.. కొందరు ఆటగాళ్ల కిట్స్‌లో మందుబాటిళ్లు దొరకడం మా దృష్టికి వచ్చింది. నిజంగా అది దురదృష్టకరం. అలాంటివాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. సౌరాష్ట్ర క్రికెట్‌కు చెందిన క్రమశిక్షణ కమిటీ ఆ సంఘటనపై విచారణకు చేపడుతోంది. కమిటీ నివేదిక తర్వాత ఆయా క్రికెటర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం' అనిసౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ హిమాన్షు షా తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**